


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 19 అక్టోబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 318

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం విదియ మ.12.48, భరణి మ.2.33, వర్జ్యం రా.1.54 నుంచి 3.25 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.30 వరకు

## దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల దివాళీ

### వారణాసిలో మోడీ దీపావళి పండుగ




- దీపావళి సందర్భంగా సొంత నియోజకవర్గానికి వేల కోట్ల కానుకలు
- దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన 15 ప్రాజెక్ట్‌ల ప్రారంభోత్సవం
- రూ.2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన
- సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో ప్రసంగించనున్న మోడీ

*భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లను చేపట్టనున్నారు.*

6 లో

## ఇక విచారణలు ప్రత్యక్ష ప్రసారం



6 లో

- విచారణలు ప్రజలు వీక్షించేలా త్వరలో ఒక యాప్
- ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్న న్యాయ అధికారులు
- లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి
- రెండేళ్ల క్రితం ప్రారంభమైన రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారాలు
- త్వరలో యూట్యూబ్ వేదికగా అన్ని కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్

*సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు.*

## కర్నాటక సీఎం చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- మైసూరు ముడా కార్యాలయంలో ఈడీ సోదాలు
- ముడా భూముల కేటాయింపులపై దర్యాప్తు చేస్తున్నఈడీ
- స్థలాల కేటాయింపుల్లో సీఎం కుటుంబీకులు లబ్ధి పొందినట్లు ఆరోపణలు
- ముడా భూములను ఇప్పటికే తిరిగిచ్చేసిన సీఎం సతీమణి



6 లో

## మరోసారి మోడీ రష్యా పర్యటన



6 లో

- 22, 23వ తేదీల్లో రష్యాకు మోడీ
- నాలుగు నెలల్లో రెండోసారి రష్యాకు
- కాజాన్‌లో జరిగే 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ప్రపంచ సమస్యలను చర్చించే అవకాశం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మూసీ పునరావాస బాధితులకు ప్రభుత్వం అండ

- మూసీ పునరావాస మహిళా సంఘాలకు
- రూ.3.44 కోట్ల విలువైన నగదు చెక్కులు పంపిణీ : మంత్రి సీతక్క



7 లో

మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని పంచాయతీ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు.

## గ్రూప్ 1 అభ్యర్థులకు బిగ్ షాక్



6 లో

- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని పిటిషన్లు
- విచారణ అనంతరం ఈ రోజు పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు
- షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

- నిన్న నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్
- నేడు కూడా అంతర్జాతీయంగా మిశ్రమ సరళి
- నేటి ఉదయం ఆశాజనకంగా ట్రేడింగ్ ఆరంభం
- మార్కెట్‌లో అదే ఒరవడి కొనసాగింపు


## స్కిల్ యూనివర్సిటీకి 100 కోట్ల విరాళం



3 లో

- అదానీ ఫౌండేషన్ తరపున ఈ మొత్తాన్ని అందించిన అదానీ గ్రూప్ అధినేత
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు
- రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

## అంతా ఇంతే!




ఆ కుట్రేదో చెబితే టెన్షన్ తగ్గుతుందన్నమాట

## ప్రియాంకపై నటి ఖుష్బు పోటీ



- వాయనాడ్ పార్లమెంటు ఉప ఎన్నికపై బీజేపీ కసరత్తు
- రాహుల్ గాంధీ రాజీనామాతో ఖాళీ అయిన వాయనాడ్ లోక్ సభ స్థానం
- కమ్యూనిస్టుల తరపున బలమైన అభ్యర్థి సత్యన్ మొఖేరి
- రసవత్తరంగా మారనున్న త్రిముఖ పోటీ
- నవంబర్ 13న ఉప ఎన్నిక

వివరాలు-6లో

## తొమ్మిది వర్సిటీలకు కొత్త వీసీలు

- పాలమూరు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్
- కాకతీయ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి
- తెలుగు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ యాదగిరి రావు నియామకం




వివరాలు-3లో

## హైదరాబాద్ ఘటనపై కేంద్ర హోంమంత్రికి వివరిస్తా

- ఉన్మాదులను శిక్షించడం మీ తరం కాకపోతే కేంద్రం సహాయం కోరండి
- హైదరాబాద్ ఉన్మాదుల ట్రైనింగ్‌కి అడ్డాగా మారింది
- హిందూమతంపై ద్వేషం పెంచేలా 15 రోజులుగా ఇక్కడ హోటల్‌లో మీటింగ్ : ఈటల


*హైదరాబాద్ ఉన్మాదుల ట్రైనింగ్ కి అడ్డాగా మారిందని ఈ ఉదంతం చెప్తుంది. ఎంక్వయిరీ చేసి వీటిని నిలువరించాలని డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్,ఎంపీ, మల్కాజిగిరి.*

*కుమ్మర గూడ ముత్యాలమ్మ గుడి సికింద్రాబాద్ పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్మాదులను కట్టడి చేయడం మీతో కాకపోతే మీకు చేతకాకపోతే కేంద్రం సాయం కోరండి అని సూచించారు.*



3 లో

## సుప్రీంకోర్టులో సద్గురుకు భారీ ఊరట



- మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నారు
- యువతులను బంధించారని ఆరోపణలు
- ఇష్టపూర్వకంగానే ఆశ్రమంలో ఉంటున్నామని చెప్పిన యువతులు
- ఈశా ఫౌండేషన్‌పై దాఖలైన కేసును కొట్టేసిన సుప్రీంకోర్టు

వివరాలు-6లో




## గ్రూప్ వన్ అభ్యర్థులపై పోలీసుల ఆటవిక చర్యను ఖండిస్తున్నాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్‌కి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతకు ఇది నిదర్శనం. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమైన జీవో 29ను రద్దు చేయాలి. ఈ జీవో 29 తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకారం కాకుండా 1:50 నిష్పత్తిలో ప్రిలిమ్స్ క్లియర్ చేసిన అభ్యర్థులను మెయిన్స్ కు అర్హత కల్పించింది. ప్రిలిమ్స్ లో రిజర్వేషన్ ఏమాత్రం అమలు చేయలేదు. 563 పోస్టులకు అర్హత సాధించిన 31,382 మంది జనరల్ కోటా కిందే లెక్క. దీని వల్ల రిజర్వేషన్ అభ్యర్థులు నష్టపోతున్నారు. సాధారణంగా ఒక బీసీ పోస్టు కోసం 50 మంది బీసీలను పిలవాలి. 100 బీసీ పోస్టులు అనుకుంటే... 5000 మంది బీసీలను పిలవాలి. ఫలితంగా మరింత మంది బీసీలు మెయిన్స్ కు అర్హత సాధిస్తారు. కానీ జీవో 29 తెచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారి ప్రయోజనాలకు గండి కొట్టింది. ఓబీసీలు మాత్రమే కాదు రిజర్వేషన్ ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూసీ, దివ్యాంగ అభ్యర్థులకూ తీవ్ర అన్యాయం జరుగుతోంది. శారీరక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను జనరల్ అభ్యర్థులతో సమానంగా పరిగణించి వారి ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తోంది. కాంగ్రెస్ మూర్ఖత్వం వల్ల సమన్యాయం లోపిస్తుంది. ఒక్కొక్క కేటగిరీకి ఒక్కో రకమైన నిష్పత్తి... ఒక్కో రకమైన పోటీ ఉంటుంది. (ఉదాహరణకు 1 బీసీ పోస్టుకు 40 మంది పోటీ పడితే... ఎస్సీ పోస్టుకు 30 మంది.. ఎస్టీ పోస్టుకు 20 మంది పోటీ పడే అవకాశం ఉంది...) కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ వర్గాల ఉసురుపోసుకుంటోంది. వారికి రిజర్వేషన్ ప్రయోజనాలు అందకుండా చేస్తోంది.

# ప్రజల విశ్వాసం నిలుపుకోవాలి

**● కూటమికి 93 శాతం స్ట్రయిక్రేట్ ఇచ్చారు ● ఆ నమ్మకం నిలుపుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది ● పట్టుదల, కృాంషి వల్లే మోడీ మూడోసారి ప్రధాని అయ్యారు ● ఆ బాటలో అంతా పయనిస్తే మరో విజయం తథ్యం ● గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసింది ● టిడిపి శాసన సభ్యులతో తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శలు**



అమరావతి: గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్కల్యాణ్ వచ్చి పరామర్శించి.. తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృాఎషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

**అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం**

దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం.

**రాజకీయ పార్టీ.. కుటుంబం లాంటిదే**

గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయాం. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు.. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదావు 80 మంది వరకు కొత్తవారే. కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కనుక నిలదొక్కుకుంటున్నాం. 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం. వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం.. అందరినీ ఆదుకున్నాం.

**ప్రధాని మోడీ నుంచి నేర్చుకోవాలి**

చండీగఢ్లో హరియాణా సీఎం ప్రమాణస్వీకారం తర్వాత ఎన్డీయే సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ 5 గంటల పాటు అక్కడ కూర్చున్నారు. మోదీ అంతసేపు ఉండాల్సిన అవసరం లేదు. కానీ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. మోదీ నుంచి నేర్చుకోవాలి. ఆయన పట్టుదల, కృాఎషి వల్లే మూడోసారి ప్రధాని అయ్యారు. ఆరుసార్లు గుజరాత్లో భాజపా గెలిచింది. మూడోసారి హరియాణాలో విజయం సాధించారు. సమష్టిగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఏం చేసినా ప్రజలను దృాఎష్టిలో ఉంచుకుని చేశారు. దేశంలో ఎవరికీ దక్కని విజయం మోదీకి దక్కిందంటే దాని వెనుక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉన్నాయి. ఎక్కడా తప్పు చేయకుండా పార్టీని ఆయన కాపాడుకుంటూ వస్తున్నారుఅని చంద్రబాబు కొనియాడారు.

# అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు

**● వివిధ రంగాల్లో డ్రోన్ల సాంకేతిక వినియోగంపై 9 సెషన్లు ● 4 కీలక ప్రజెంటేషన్లు,అమరావతిని దేశంలో భవిష్యత్తు డ్రోన్ సిటీగా రూపొందించే అంశంపై ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ● దేశ నలుమూలల నుండి డ్రోన్ తయారీదారులతో 40 ఎగ్జిబిషన్లు ● సదస్సులో డ్రోన్ల వినియోగ విధానం,ఉపయోగాలపై డిమానిస్ట్రేషన్**

అమరావతి:18,అక్టోబరు: ఈనెల 22,23 తేదీల్లో మంగళగిరి సికె కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 విజయవంతానికి విస్తృాఎతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈమేరకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల కార్యదర్శులు,ఎన్టిఆర్,కృాఎష్ణా,గుంటూరు జిల్లాల కలక్టర్లు, ఎస్పిలు,జెసిలు,విజయవాడ నగర పోలీస్ కమీషనర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆశయాలకు అనుగుణంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహకారంతో డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా పెద్ద ఎత్తున డ్రోన్ సమ్మిట్ ను నిర్వహించడం జరుగుతోందని అన్నారు.కావున ఈరెండు రోజుల డ్రోన్ సమ్మిట్ ను పూర్తిగా విజయవంతం చేసేందుకు వివిధ శాఖల కార్యదర్శులు వెంటనే సదస్సు ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈసదస్సుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వరకు వక్తలు,ప్రతినిధులు పాల్గోనున్నారని, అంతేగాక 1000 మంది వరకూ వివిధ విద్యా సంస్థలకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు, ప్రొపెషనల్స్, సాంకేతిక అభిలాషులు తదితరులు పాల్గొంటారని సిఎస్ పేర్కొన్నారు.

ఈరెండు రోజుల డ్రోన్ సమ్మిట్ లో ప్రధానంగా డ్రోన్ల తయారీ,వ్యవసాయ,లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ,ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్లను వినియోగం అంశాలపై 9 సెషన్లు నిర్వహించడం జరుగుతుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.అంతేగాక డ్రోన్ల సాంకేతికత వినియోగంపై 4 కీలకమైన ప్రజంటేషన్లతో పాటు బిల్డింగ్ ఏ క్రాంప్రెహెన్సివ్ డ్రోన్ ఇకో సిస్టమ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మరియు అమరావతిని భవిష్యత్తులో డ్రోన్ సిటీ ఆఫ్ ఇండియా తీర్చిదిద్దే అంశంపై ఒక ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటుందని అన్నారు.అదే విధంగా దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీ దారులు వారి ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శన శాలలను వేదిక వద్ద ఏర్పాటు చేయనున్నారు. అంతేగాక డ్రోన్ డిమానిస్ట్రేషన్ కార్యక్రమం ఉంటుందని సిఎస్ తెలిపారు. అదే విధంగా 2030 నాటికి భారత్ ను గ్లోబల్ డ్రోన్ హబ్ గా రూపొందించడం,డన్ రెగ్యులేషన్స్ పై ఫ్యానల్ డిస్కషన్స్ ఉంటాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.అంతేగాక పబ్లిక్ సేఫ్టీ మరియు విపత్తుల నిర్వహణ,డ్రోన్ సాంకేతికత అప్లికేషన్స్ అడాప్షన్,పబ్లిక్ ప్లానింగ్ పైన,స్కిల్డ్ మేన్ పవర్ ఫర్ డ్రోన్ ఇకో సిస్టమ్ ఇన్ ఇండియా,పర్యాటక,వినోద రంగాల్లో డ్రోన్ల ఇన్నోవేషన్,ఏరియల్ ఎక్స్పీరియన్సెస్ అంశాలపైన ఫ్యానల్ చర్చలు నిర్వహిస్తారని తెలిపారు. వ్యవసాయ,ఆరోగ్య, లాజస్టిక్ రంగాల్లో డ్రోన్ల వినియోగం,సర్వే సెటిల్మెంట్స్,భూ రికార్డులు,డిజిటల్ లాండ్ రికార్డులు తయారీలో డ్రోన్ల వినియోగం వంటి అంశాలపై ఫ్యానల్ డిస్కషన్స్ జరుగుతాయని సిఎస్ పేర్కొన్నారు. రెండు రోజుల అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024లో భాగంగా 22వ తేది సాయంత్రం 6గం.ల నుండి రాత్ర 8గం.ల వరకూ విజయవాడ కృాఎష్ణానది ఒడ్డున బెర్మ పార్కు వద్ద పలు సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.ముఖ్యంగా 5వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షో ను నిర్వహించడం జరుగుతుందన్నారు.అంతేగాక లేజర్ బీం షో,ఫైర్ వర్క్సు,మ్యూజిక్ బ్యాండ్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈరెండు రోజుల డ్రోన్ సమ్మిట్ కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సహా కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి,పలువురు రాష్ట్ర మంత్రులు, ఎలువురు కేంద్ర ప్రభుత్వ అధికారులు, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారని సిఎస్ చెప్పారు.కావున ఈసమ్మిట్ విజయవంతానికి విస్తృాఎతమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.డ్రోన్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను సిఎస్ ఆదేశించారు.ఈవీడియో సమావేశానికి వర్చువల్ గా పాల్గొన్న ఐ అండ్ ఐ కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈడ్రోన్ సమ్మిట్ విజయవంతానికి విస్తృాఎత ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు.వివిధ శాఖల నుండి 10 ప్రత్యేక నోడలు అధికారులను నియమించాలని ఆయా శాఖల కార్యదర్శులను కోరినట్టు తెలిపారు.



## దాట్ల శ్రీదేవి ట్రస్ట్ సేవలు అభినందనీయం : రఘురామ కృష్ణం రాజు

అమరావతి బ్యూరో, ప్రతినిధి: దాట్ల శ్రీదేవి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఉండి శాసనసభ్యులు రఘురామ కృాఎష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉదయం ఉండి నియోజకవర్గంలోని కాళ్ల మండలం, కాళ్ళకూరు గ్రామంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, విష్ణు డెంటల్ కాలేజ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి, దంత వైద్య శిబిరం ను రఘురామకృాఎష్ణం రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాట్ల శ్రీదేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలను ఆదుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు గౌరవప్రదంగా బ్రతకాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చిన్నారి దాట్ల శ్రీదేవి ఆకస్మికంగా మరణం మరణించడం శ్రీదేవి పేరుతో ఆమె తండ్రి దాట్ల రామరాజు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నియోజకవర్గంలో స్మశాన వాటికల అభివృాఎద్ధి తోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ పరిణామన్నారు. మరణించిన వారి పేరు మీద చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. దాట్ల శ్రీదేవి ట్రస్ట్ చైర్మన్ రామరాజు మాట్లాడుతూ దాట్ల శ్రీదేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి వచ్చిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న పేషంట్లకి అవసరమైన వారందరికీ ఈ వైద్య శిబిరంలో కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. కాళ్ళకూరు గ్రామంలో దాట్ల శ్రీదేవి మెమోరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు డెంటల్ మెగా వైద్య శిబిరం విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీలో జోరుగా మద్యం అమ్మకాలు

### ఇప్పటివరకు రూ.530 కోట్ల ఆదాయం



అమరావతి : ఏపీ వ్యాప్తంగా 90 శాతం మద్యం షాపులు తెరుచుకున్నాయి. ఇవాళ రాత్ర లేదా రేపు ఉదయం నాటికి 100 శాతం అన్ని మద్యం షాపులు తెరచుకోనున్నాయి. ఇప్పటి వరకు 7 లక్షల కేసులు లిక్కర్, బీరు కేసులు డిపోల నుంచి సరఫరా అయింది. మద్యం అమ్మకాల ద్వారా ఇప్పటి వరకు రూ. 530 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. 99 రూపాయల క్వార్టర్ బాటిల్ పూర్తి స్థాయిలో నెలాఖరు నాటికి అందుబాటులోకి వస్తుందని ఏపీ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు.ప్రస్తుతం రోజుకు 10 వేల కేసులు సరఫరా చేస్తున్నామన్నారు. డిమాండ్ బట్టి త్వరలో సప్లై పెంచుతామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఎమ్మార్పీ ప్రకారం మాత్రం అమ్మకాలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ధరలపై కమిటీ ఇచ్చే నివేదిక బట్టి మళ్ళీ రివైజ్ చేస్తామన్నారు. సిండికేట్ల వల్ల ఇబ్బందులు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. మాకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. అన్ని షాప్స్ రేపటికి ఓపెన్ అవుతాయని ఆయన వెల్లడించారు. ఎమ్మార్పీ ధరల కంటే వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఏపీ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ హెచ్చరించారు.

# భారీ వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ

స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ నగరంలో కుండపోత వర్షం కురిసింది. రెండు గంటల నుంచి ఏకధాటిగా వాన కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వర్షం నేపథ్యంలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులకు బ్రేక్ పడింది. బార్జిల నుంచి నౌకలకు బియ్యం రవాణా నిలిపివేశారు అధికారులు. రాష్ట్రంలో మరోసారి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. విశాఖపట్నం, కాకినాడలో ఎడతెరపిలేకుండా వర్షాలు పడుతున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. విశాఖ ఆర్కేబీచ్, కాకినాడ తీరాల్లో పెద్ద ఎత్తున అలలు ఎగిసిపడటంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కాకినాడ ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారిపోయింది. శుక్రవారం కూడా కాకినాడ నగరంలో కుండపోత వర్షం కురిసింది. రెండు గంటల నుంచి ఏకధాటిగా వాన కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వర్షం నేపథ్యంలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులకు బ్రేక్ పడింది. బార్జిల నుంచి నౌకలకు బియ్యం రవాణా నిలిపివేశారు అధికారులు.

**ఉప్పొంగిన గుండ్లకమ్మ వాగు :** అటు ప్రకాశం జిల్లా మార్కాపురం, తర్లుపాడు, పెద్దారవీడు మండలాల్లో వేకువజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. మార్కాపురం మండలం బొడిచర్ల వద్ద గుండ్లకమ్మ వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. తర్లుపాడు – మార్కాపురం మధ్య కొండ వాగు ప్రవహిస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**తుంగభద్ర 10 గేట్లు ఎత్తివేత :** మరోవైపు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. తుంగభద్ర జలాశయం, శ్రీశైలం జలాశయానికి భారీగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడదల చేస్తున్నారు. తుంగభద్ర జలాశయం నుంచి 10 గేట్ల ద్వారా నీటిని అధికారులు విడుదల చేశారు. పూర్తి స్థాయి నీటి మట్టం1633 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటి మట్టం 1631.93 అడుగులకు చేరింది. అలాగే ఇన్ ఫ్లో 50,593 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 36,799 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలకు గాను.. ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 101.500 టీఎంసీలుగా నమోదు అయ్యింది..

**శ్రీశైలం జలాశయంలో :** ఇటు నంద్యాలలోని శ్రీశైలం జలాశయానికి వరద నీరు కొనసాగుతోంది. ఇన్ ఫ్లో 79,536 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో : 67,626 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.50 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలకు గాను.. ప్రస్తుతం 212.9198 టీఎంసీలుగా కొనసాగుతోంది.



మరోవైపు కుడి గట్టు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

### సత్యసాయి మహా సమాధి
## దర్శనానికి విచ్చేసిన కేంద్ర మంత్రి

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సత్యసాయి మహా సమాధి దర్శనం కోసం కేంద్ర సమాచార, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ శుక్రవారం శాంతిభవనకు విచ్చేశారు. శాంతిభవన్ అతిథి గృహమునందు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కేంద్ర మంత్రివర్యులకు స్వాగతం పలికారు, బెంగళూరు నుంచి ఆయన రోడ్డుమార్గంలో ప్రత్యేక కాన్వాయ్ లో శుక్రవారం సాయంత్రం 5.15 నిమిషాలకు పుట్టపర్తి శాంతిభవన్ అతిథి గృహమునందు చేరుకున్నారు. ఆయనకు అధికారులు అనధికారులు స్వాగతం పలికారు ప్రస్తుతం సత్యసాయి మహా సమాధి దర్శనం చేసుకుంటున్నారు. కార్యక్రమంలో గోరంట్ల ఎమ్మార్వో, రంగనాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బ్లూ మీడియాకు లోకేష్ వార్నింగ్



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధానప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014 నుంచి 2019 వరకు బ్లూ మీడియా చంద్రబాబుపై విషపూరిత రాతలు రాసిందని, ఇప్పుడు కూడా అదే పని చేస్తోందని, ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వంపై విష్రపచారం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు విశాఖలో మీడియాతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్ వైసీపీపై, బ్లూ మీడియాపై మండిపడ్డారు. ప్రజా కోర్టులో ఎన్డీఏ ప్రభుత్వం గెలిచిందని, బ్లూ మీడియాపై వేసిన పరువు నష్టం కేసులో కూడా మేమే గెలుస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. చంద్రబాబు చేసిన మంచి పనులను కొంతమంది మర్చిపోయారని, అదే సమయంలో జగన్ మాయమాటలు నమ్మి 2019లో వైసీపీని ఆదరించారని మంత్రి నారాయణ లోకేష్ అన్నారు. అయితే ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని జగన్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని నారా లోకేష్ ఆరోపించారు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను గత వైసీపీ ప్రభుత్వం లూటీ చేసిందని ప్రతి సామాన్యుడిపై భారం మోపిందని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. ఐదు సంవత్సరాల తర్వాత జగన్ బండారం బయటపడడంతో ప్రజల వైసీపీని తిరస్కరించారని, ఎన్డీఏ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని ఆంధ్రప్రదేశ మంత్రి నారా లోకేష్ చెప్పారు.

అధికారానికి దూరమైన జగన్ అతని బ్లూ మీడియా ఎన్డీఏ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని, ఇలాగే ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మా కుటుంబాన్ని ఆదరించి ఆరుసార్లు అధికారంలో ఉండటానికి అవకాశం ఇచ్చారని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేయడానికి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రజలు వైసీపీని తిరస్కరించినా బ్లూ మీడియా మాత్రం జగన్ ను నెత్తిన పెట్టుకొని చంద్రబాబు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. బ్లూ మీడియా ఇలాగే ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. సాక్షి పత్రిక పైన వేసిన పరువు నష్టం దావా కేసులో మేమే విజయం సాధిస్తామని, న్యాయస్థానాలపైన మాకు పూర్తిగా నమ్మకం ఉందని, కోర్టులను మేము గౌరవిస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ చెప్పారు.

### మాజీ ఎంపీ నందిగం
## సురేష్‌కు 2 రోజుల పోలీస్ కస్టడి



మంగళగిరి : మాజీ ఎంపీ నందిగం సురేష్కు పోలీస్ కస్టడీ విధిస్తూ మంగళగిరి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తుళ్లూరు మండలం వెలగపూడి గ్రామానికి చెందిన మహిళ హత్య కేసులో రిమాండ్ ఖైదీ నందిగం సురేష్ ను పోలీస్ కస్టడీకి ఇస్తూ మంగళగిరి కోర్టు ఆదేశాలు ఇచ్చింది. రేపటి నుండి రెండు రోజులపాటు పోలీస్ కస్టడీలో విచారణ జరగనుంది. మహిళ హత్యకేసులో నందిగం సురేష్ను పోలీసులు ప్రశ్నించనున్నారు. రేవు ఉదయం 11:30 నుండి సోమవారం మధ్యాహ్నం 12:30 గంటల వరకు కస్టడీలోకి తీసుకుని మహిళ హత్య కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ను పోలీసులు విచారించనున్నారు. కాగా, 2020 డిసెంబర్లో రెండు సామాజిక వర్గాల మధ్య గొడవలు జరిగడంతో.. ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్న ఘటనలో మరియమ్మ అనే మహిళ మృాఎతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా అప్పట్లో తుళ్లూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అయితే, ఈ కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ను 78వ నిందితుడిగా తుళ్లూరు పోలీసులు చేర్చారు.

## ఉచిత ఇసుక విధానంలో మార్పులు

### గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ

అమరావతి: ఏపీలో ఉచిత ఇసుక విధానంలో మార్పులు చేస్తూ గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక అవసరాలకు రీచ్ల నుంచి గతంలో ఎడ్లబండ్ల ద్వారానే ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఉండేది. ప్రస్తుతం రీచ్ల నుంచి ఎడ్లబండ్లతో పాటు ట్రాక్టర్లలో కూడా ఇసుక తీసుకెళ్లేందుకు అనుతిస్తూ ప్రభుత్వం ఇసుక విధానంలో మార్పులు చేసింది. ఉచిత ఇసుకపై తెదేపా ప్రజాప్రతినిధుల భేటీలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఇసుకపై సీనరేజ్ వసూళ్లు కూడా ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారు. లారీల్లో 40 టన్నులకు మించి ఉన్నా అధిక లోడ్ జరిమానాలు ఉండవన్నారు

### మద్యం దుకాణాలను మాఫియాకు
## కట్టబెట్టిన కూటమి ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కొత్త లిక్కర్ పాలసీపై స్పందించారు. ప్రభుత్వ రంగంలో పారదర్శకగా నడుస్తున్న మద్యం దుకాణాలను టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి, మాఫియాకు కట్టబెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించిన లిక్కర్ డబ్బులు సాయంత్రానికి డబ్బులు ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యేవని, అటువంటి వ్యవస్థను రద్దు చేసి తన మాఫియా సామ్రాజ్యానికి కూటమి ప్రభుత్వం మద్యం షావులు కట్టబెట్టిందని జగన్ ఆరోపించారు. కొత్త లిక్కర్ పాలసీ ముసుగులో ఎన్నో స్కామ్‌లకు పాల్పడేందుకు ప్రభుత్వం స్కెచ్ వేసిందన్నారు. సీఎం చంద్రబాబు తమ మాఫియాకే కొత్త మద్యం షావులను

**టెండర్లు వేయకుండా..**

ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మద్యం విధానం మంచిదైతే కిడ్నాప్‌లు ఎందుకు జరిగాయని జగన్ ప్రశ్నించారు. ఎవరైనా టెండర్లు వేయడానికి ప్రయత్నిస్తే పోలీసులే నేరుగా బెదిరించిన ఘటనలు చూశామన్నారు. కూటమి ప్రభుత్వం తమకు తెలిసినవాళ్లకు షావులు కేటాయించినట్లు జగన్ తెలిపారు. మరో నెల రోజులు పోతే ఎంఆర్‌పి ధరలకంటే ఎక్కువకు మద్యం విక్రయించి, వాటాలు పంచుకుంటారని జగన్ ఆరోపించారు.



# హైదరాబాద్ ఘటనపై కేంద్ర హోంమంత్రికి వివరిస్తా

**ఉన్మాదులను శిక్షించడం మీ తరం కాకపోతే**
**కేంద్రం సహాయం కోరండి : ఎంపీ ఈటల రాజేందర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ ఉన్మాదుల ట్రైనింగ్‌కి అడ్డాగా మారిందని ఈ ఉదంతం చెప్తుంది. ఎంక్వయిరీ చేసి వీటిని నిలువరించాలని డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్, ఎంపీ, మల్కాజిగిరి. కుమ్మర గూడ ముత్యాలమ్మ గుడి సికింద్రాబాద్ పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్మాదులను కట్టడి చేయడం మీతో కాకపోతే మీకు చేతకాకపోతే కేంద్రం సాయం కోరండి అని సూచించారు.
స్థానిక ఎంపీగా ఇక్కడ జరిగిన సంఘటనలు అన్నీ కేంద్ర హోం మంత్రికి నివేదిక ఇస్తామన్నారు. ఓట్ల కోసం చిల్లర రాజకీయాలు చేస్తే ఇక్కడ జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భాధ్యత వహించాలన్నారు. హిందూమతంపై ద్వేషం పెంచేలా 15 రోజులుగా ఇక్కడ హోటల్ లో మీటింగ్ నడుస్తుంది. అందులో ప్రభావితం అయిన ఒక ముస్లిం వ్యక్తి అమ్మవారి విగ్రహాన్ని కాళ్ళతో తన్ని ధ్వంసం చేశారు.
అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే.. అతనికి సెల్ ఫోన్‌లు అందించి విద్వేషం రెచ్చగొట్టే పోస్టులు పెడుతుంటే మీరేం చేస్తున్నారు. హిందూ మతంపై అతను చేస్తున్న పోస్టులు చూసి ఈ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. ఈ ఉన్మాదనికి ఇప్పటికే మన రాష్ట్రంలో అనేక మంది అమాయకులు బలయ్యారు. ఈ ఉన్మాదం ప్రపంచానికి సవాలుగా మారింది. కానీ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. మెట్రోపోలీస్ హోటల్‌లో రెండు వందలమంది విద్వేష పూరిత సమావేశం పెట్టుకుంటే ఇంటిలిజెన్స్ పోలీస్ ఏం చేస్తున్నారు.
ఇక్కడ ఎంతమందిని చంపాలని ప్లాన్ చేశారో ప్రజలకు చెప్పాలి. ప్రజలారా భయభ్రాంతులకు గురికావొద్దు. మేము మీకు అండగా ఉంటామన్నారు. ఇక్కడి ప్రజలు రేపు సికింద్రాబాద్ బంద్‌కి పిలువునిచ్చారు. వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరారు.

## స్కిల్ యూనివర్సిటీకి అదాని గ్రూప్

# 100 కోట్ల విరాళం

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అదాని**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అదాని గ్రూప్ భూమిక పోషించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్కిల్ యూనివర్సిటీకి ఏకంగా అదాని గ్రూప్ 100 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అదానీ అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదాని మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుండి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ. 100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.

## రేవంత్‌పై మంత్రులు కుట్ర

# పన్నుతున్నారు

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్‌కు తేడా ఏంటీ అని బండి సంజయ్ ప్రశ్నించారు. 15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి..60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్‌కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్‌లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగర్‌కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు అని బండి సంజయ్ అన్నారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు బిగ్ షాక్.. కీలక తీర్పు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు బిగ్ షాక్ ఇచ్చింది రాష్ట్ర హైకోర్టు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు విధించారు అధికారులు. బీఎన్ఎస్ఎస్ 163 యాక్ట్ ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు.

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు..** ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో ఇప్పటికే పోలీసులు దాడులు చేస్తున్నారని గ్రూప్ 1 అభ్యర్థులు వాపోయారు. గ్రూప్ 1 చదివే విద్యార్థులపై దాడులు చేస్తూ.. పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు గ్రూప్ 1 మెయిన్స్ రద్దు చేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ 2.0 ఉద్యమాన్ని మళ్లీ చూస్తారంటూ రేవంత్ సర్కార్‌ను విద్యార్థులు హెచ్చరించారు. జీవో 29 గ్రూప్ 1 విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. సీఎం మొండిగా ఎందుకు వెళుతున్నారో చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ గాంధీ చెప్తుంటే, రేవంత్ రెడ్డేమో ఆ స్ఫూర్తిని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో కేసీఆర్ జీవో 55 తెచ్చారని.. గ్రూప్ 1 లో రిజర్వేషన్లు అమలు అయ్యేలా తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 29 తీసుకొచ్చారని.. దీని వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందనే ఆశాభావం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి విద్యార్థులతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వికీపీడియాలో సోర్స్ తీసుకున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. వికీపీడియాను ఎలా నమ్ముతారు? అని గ్రూప్ 1 అభ్యర్థులు ప్రశ్నించారు.

## తెలంగాణలో 9 యూనివర్సిటీల్లో

# వీసీల నియామకం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లు నియమితులయ్యారు. వైస్ ఛాన్సలర్ల నియామకపత్రాలపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకాలు చేశారు. దీంతో వీసీలను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. .

వైఎస్ చాన్సలర్లు

1. ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ - మహబూబ్నగర్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్
2. ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి - కాకతీయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్
3. ప్రొఫెసర్ కుమార్ మొగ్లారామ్ - హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్
4. ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ - శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్కు వైస్ ఛాన్సలర్
5. ప్రొఫెసర్ నిత్యానందరావు - హైదరాబాద్లోని తెలుగు విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్
6. ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ - నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్
7. ప్రొఫెసర్ యాదగిరిరావు - తెలంగాణ యూనివర్సిటీ, నిజామాబాద్కు వైస్ ఛాన్సలర్
8. ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య - జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, హైదరాబాద్కు వైస్ ఛాన్సలర్
9. ప్రొఫెసర్ రాజి రెడ్డి - శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్

దాదావు ఏడాది కాలంగా...

కాగా.. తెలంగాణలో చాలా కాలంగా వీసీల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. దాదావు ఏడాదిన్నర కాలంగా వీసీలు లేకుండా పోయారు. అంతేకాదు ఇన్చార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్లను నియమించినప్పటికీ వర్సిటీలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. వీసీలు లేక అనేక యూనివర్సిటీల్లో పాలన గాడి తప్పినట్లైంది. పలు వర్సిటీల్లో అక్రమాలు జరిగాయని కూడా ఆరోపణలు వచ్చాయి. సరైన వసతులు లేక అనేక సార్లు విద్యార్థులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని కొత్త వీసీలను నియమించాలని విద్యార్థులు పట్టుబట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వసతి గృహాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. హాస్టల్స్లో సరైన భోజన సదుపాయం లేక, నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు అవస్థలు పడ్డ సందర్భాలు ఎన్నో. అంతేకాకుండా హాస్టల్స్లో విషపు పురుగులు తిరుగుతుండటంతో విద్యార్థులు మరింత భయాందోళనకు గురైన పరిస్థితులు ఉన్నాయి. అలాగే వీసీ పోస్టుల కోసం అనేక మంది ప్రొఫెసర్లు పైరవీలు చేసినట్లు సమాచారం. చివరకు ఎట్టకేలకు వీసీల నియామకంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త వీసీల ఆధ్వర్యంలో యూనివర్సిటీల్లో పరిస్థితి ఎలా ఉండబోతుందో చూడాలి మరి.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల కౌంటర్

- మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్న ఈటల రాజేందర్
- మూసీని కాపాడుకోవడానికి తొలుత కెమికల్ నీళ్లు రాకుండా చూడాలి
- టెక్నాలజీని వాడి మంచినీటిగా మార్చాలని సూచన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు విసిరిన సవాల్పై బీజేపీ నేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఓ మీడియా ఛానల్తో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్నారు. అయితే మూసీని సంరక్షించుకోవాలంటే మొదట కెమికల్ నీళ్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. టెక్నాలజీని వాడి మూసీ నీటిని మంచినీటిగా మార్చాలన్నారు.
అదే సమయంలో మూసీ సుందరీకరణకు, పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏమిటో చెప్పాలని నిలదీశారు. మురికినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తే ఇళ్లు కూల్చే పరిస్థితి రాదన్నారు. అయినా సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీని అభివృద్ధి చేస్తుందా? అని మండిపడ్డారు. గొప్ప మార్పు జరగాలంటే ఉక్కు సంకల్పంతో కూడిన సాహసం చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ మేరకు మూసీకి సంబంధించిన ఓ వీడియోను జత చేశారు. దశాబ్దాలుగా మూసీ గర్భంలో... జీవచ్ఛవాలుగా బతుకుతున్న... పేదల బతుకులు మార్చే సంకల్పం తనది అని పేర్కొన్నారు. మూసీ సాగునీరుగా పారి... విషమే పంటలుగా మారి... నల్గొండ ప్రజల ఆరోగ్యాన్ని కబళిస్తున్న గరళ కూపాన్ని ప్రక్షాళన చేయాలన్న పట్టుదల తనది అని స్పష్టం చేశారు. హైదరాబాద్ చారిత్రక వైభవానికి ఆనవాలుగా మిగిలిన మూసీని పునరుజ్జీవింప చేసే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు. విశ్వ నగరంగా ఎదుగుతోన్న మన హైదరాబాద్ నగర ఆర్థిక, పర్యాటక, వాణిజ్య రంగాల ఆయువు పట్టుగా మూసీని మార్చే బాధ్యత తనదే అని ఉద్ఘాటించారు. ఎన్ని దుష్టశక్తులు అడ్డు వచ్చినా ఈ సంకల్పం చెరిగిపోదు ఈ లక్ష్యం చెదిరిపోదని స్పష్టం చేశారు.

## సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబెర్‌గా బైండ్ల కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భాజపా జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ కేంద్ర ప్రభుత్వం టెలికం బోర్డు మెంబర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ యొక్క నియమాక పత్రమును మెదక్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ బోర్డు కమిటీ మెంబర్ యం. రఘునందన్ రావు ఈ యొక్క నియమాక పత్రాన్ని వారి చేతుల మీదుగా అందజేయడం ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు మాట్లాడుతూ, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ గెలువు కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను పార్టీ గుర్తించి బైండ్ల కుమార్ ను టెలికం బోర్డు మెంబర్ గా నియమాకం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్

# సెక్రటేరియట్ ముట్టడి అడ్డుకున్న పోలీసులు

- అడ్డుకున్న పోలీసులు
- ఓయూలో జక్కని సంజయ్ కుమార్ అరెస్టు
- ఎక్కడి అక్కడ జిల్లాల నుంచి కదిలిన నేతల అరెస్టు
- రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు
- విద్యా వ్యవస్థను నాశనం చేయడమే రేవంత్ రెడ్డి ధ్యేయమా?
- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:రాష్ట్రంలో విద్యావ్యవస్థను నాశనం చేయడం, పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ 7600 కోట్లు బకాయిలు పెట్టి విద్యావ్యవస్థను కుంటుపడడానికి ఉద్దేశపూర్వకంగా పనిచేస్తున్నారని, గత సంవత్సర కాలంగా గురుకులాలకు ఫుడ్ ప్రవిషన్ బిల్లులు ఇవ్వకుండా గురుకులాలకు తాళాలు వేసే పరిస్థితి ఎదురవుతుందని ఈ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ పిలువునిచ్చారు, దానికోసం ఓయూ నుంచి బయలుదేరిన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే విద్య వ్యవస్థను కుంటూ పడిస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తాము శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లాల నుంచి వస్తున్న నాయకులను అడ్డుకొని అరెస్టు చేశారని, వారితో పాటు తమని కూడా అరెస్టు చేశారని ఇది హేయమైన చర్య యని కనీసం విద్య శాఖకు మంత్రిని నియమించకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న క్రమంలో విద్యార్థులకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గతంలో బాసర, నిజం కాలేజి, నల్గొండలో వసతి గృహాల విద్యార్థినులు నీటి కోసం, కనీస వసతులు కల్పించడం కోసం రాత్ర పగలు నిరసన చేసిన దుస్థితి నెలకొందని, గురుకుల పాఠశాలలకు అద్దె చెల్లించక పాఠశాలలకు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొందని, చివరకు విద్యార్థుల ఫీజు బకాయిలు 7600 కోట్లు ఉన్న కారణంగా డిగ్రీ, పిజి, వృత్తివిద్య కళాశాలలు అప్పులు తెచ్చి నడుపుతున్న పరిస్థితులలో వారు ఇక కళాశాలలు నడపలేక చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 4 రోజులు బంద్ పాటించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు సిగ్గుచేటని అన్నారు, గత సంవత్సర కాలంగా విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్ బకాయిలు సైతం విడుదల చేయలేదని, స్కాలర్షిప్ తో విద్య కొనసాగించే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
గత 5రోజులుగా ఫీజు బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని, బీసీ సంక్షేమ శాఖ స్పష్టమైన హామీ ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలను బెదిరింపులకు గురి చేసిందని ఈ రోజు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి జిల్లాల నుంచి వస్తున్న నాయకులను అడుగడునా అడ్డుకుంటున్నరని ఎన్ని నిర్బంధాలు చేసిన విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని అన్నారు.
వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.


## కేటీఆర్‌ను కలిసిన భారత్ ఓమన్ అంబాసిడర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను భారత్ లోని ఒమన్ అంబాసిడర్ ఇస్సా అల్ షిబానీ మర్యాద పూర్వకంగా కలిశారు. నందినగర్ లోని నివాసంలో కేటీఆర్‌తో ఆయన సమావేశమయ్యారు.
పలు అంశాలపై కాసేపు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఒమన్ అంబాసిడర్ అల్ షిబానీని కేటీఆర్ సత్కారించి ఆయన చార్మినార్ జ్ఞాపిక అందజేశారు. కేటీఆర్ లాంటి విజనరీ లీడర్ తో సమావేశమవటంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అల్ షిబానీ వ్యాఖ్యనించారు.

**లూటీ చేసి సంపాదించిన డబ్బుతో ఏదైనా చేయవచ్చని**

# కేటీఆర్-హరీష్ రావు మాట్లాడుతున్నారు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణను లూటీ చేసిన సంపాదించిన డబ్బుతో ఏమైనా చేయొచ్చని కేటీఆర్,హరీష్ రావు లు మాట్లాడుతున్నారు అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు మంచి చేయాలి మురికి కూపంలో బతుకుతున్న ప్రజలకు దారి చూపాలన్న ఆలోచనతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి కార్యక్రమం మూసి ప్రక్షాళన అన్నారు. మల్కాజ్ గిరి ఎంపీ ఈటలకు మతి భ్రమించి మాట్లాడుతున్నారు... ప్రజా సమస్యల పై పోరాడాల్సిన ఈటల దొరల బాటలో వెళ్తుండు.. పేద ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోకుండా వీళ్ళు కేవలం ప్రభుత్వాన్ని బదునామ్ చేయడం లక్ష్య గా మాట్లాడుతున్నారని ఆరోపించారు.
ప్రపంచ వ్యాప్తంగా కూడా గుర్తుండే విధంగా ఒక ఆధునిక సిటీగా హైదరాబాద్ ని తీర్చిదిద్దుతుంటే దరిద్రవు ఆలోచన తో విష ప్రచారం చేస్తున్నారు. కమిషన్ లు తినే అలవాటు మీది, మాకు లేదు కమిషన్ లకు అలవాటు పడ్డ మీకు నిద్ర పడుతలేదు. ఈటల కలుషితం అయ్యాడు ఎం మాట్లాడుతున్నాడో, మంచి చెడు తెలువకుండా మాట్లాడుతుండు, లెఫ్ట్ భావజాలం ఉన్న మీరు ఆలా మాట్లాడడం సరి కాదని ఈటల కు సూచించారు. బిఆర్ఎస్, బిజెపి ఎంఐఎం మూసి నది ప్రక్షాళన గురించి పార్టీల ఆలోచన చెప్పాలి, అవసరం అయితే అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. మంచి పని చేసేవుడు మంచి మాట్లాడాలి కాని చిల్లర మాటలు చిల్లర చేష్టలు చేయకండని హితబోధ చేశారు. హైదరాబాద్ నగరానికి, బెంగళూరు, చెన్నై నగరాల పరిస్థితి రావద్దు అని సీఎం రేవంత్ ముందు చూపుతో చేస్తుంటే, సోషల్ మీడియా లో చిల్లర ప్రచారం చేస్తున్నారు. అలా చేస్తే ప్రజలు నమ్మరు, మీరు రాష్ట్రాన్ని లూటి చేసి వెళ్లారు, మూసి నది మీద నా భువనగిరి ప్రజలు ఆధారపడి ఉన్నారు. కాని ఆ కాలుష్యం వల్ల పండించే పంట అమూకునే పరిస్థితి లేదు, కాంగ్రెస్ అంటే అనేక సంస్కరణలు తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ. సమస్యలు పరిష్కారం దిశగా మా ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారు.. గత పదేండ్ల లో మీరేం చేశారు 7లక్షల కోట్ల అప్పు చేశారు.. పదేండ్ల లో వాళ్ళు చేయలేనిది మేము చేస్తున్నాం కాబట్టి వాళ్ళు ఓర్వలేక పోతున్నారు. ప్రపంచంతో పోటీ పడే నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దుతాం. దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీది అని పేర్కొన్నారు. పెట్టుబడుల సరళీకరణ విధానం తీసుకొచ్చింది పీవీ నరసింహారావు, ఇది సుందరీకరణ కోసం కాదు..మూసీ పునరుజ్జీవనం కోసం, మూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాలనేదే మా ప్రయత్నం, రాబోయే రోజులలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో నియోజకవర్గాల వారిగా రైతులతో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తాం అని స్పష్టం చేశారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
**నిట్ నెం.EE/22/DIV-XI/(RJNR)/GHMC/2024-25,** **తేది: 18-10-2024**
**పని పేరు:** రాజేంద్రనగర్ సర్కిల్-11 జిహెచ్ఎంసిలో 2 నంబర్ పనుల కోసం సిసి రోడ్ కటింగ్ మరియు సిసి రోడ్‌ల పునరుద్ధరణ. **అంచనా వ్యయం : 34.05 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం:** 19-10-2024 మ॥ 2.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 23-10-2024 మ॥ 2.45 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నెం. 11, GHMC, సెల్: 9989930608. ఈ-మెయిల్ ఐడి id-eec11.ghmc2@gmail.com
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI, (RJNR), GHMC
**DIPR.RO.No.5518-PP/CL/Advt/1/2024-25 , Dt: 18-10-2024**

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
మల్కాజిగిరి సర్కిల్-28, కొటేషన్ ప్రకటన
**కొటేషన్ నోటీసు నెం.09/EE-28/MKJ/SBZ/GHMC/2024-25,** **తేది: 16-10-2024**
**పని పేరు:** ఎంగేజింగ్ ట్రాక్టర్, టైర్, క్రో బార్ టాటా తయారు. స్పేడ్ టాటా తయారు. ప్లాస్టిక్ బౌల్స్, లోగోతో కూడిన జాకెట్లు మరియు 2" రేడియం, సేఫ్టీ షూస్, క్యాన్లు (20 లీటర్ల కెపాసిటీ) హెవీ డ్యూటీ, హ్యాండ్ గ్లోవ్స్, ఐరన్ బ్రష్ హెవీ డ్యూటీ, చీపుర్లు, హెల్మెట్‌లు (హెవీ డ్యూటీ) LED లైట్లు, వైబ్రేటర్‌ల కోసం పెట్రోల్, జెసిబితో ఎంగేజింగ్ ఇంధనం. **క్వాంటిటీ:** Each/Job/Hour. **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 17-10-2024 ఉ॥ 11.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 21-10-2024 ఉ॥ 11.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్, సెల్: 7331189186. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC
**DIPR.RO.No.5445-PP/CL/Advt/1/2024-25 , Dt: 18-10-2024**

ఆధునిక గణితంలో సున్నా రెండు విధులను ఏర్పరుస్తుంది. మొదట, ఇది 52 మరియు 502 వంటి సంఖ్యల మధ్య తేడాను గుర్తించడానికి అనుమతిస్తుంది. ఒక సంఖ్య యొక్క స్థానం దాని విలువను సూచించే సిస్టమ్‌లో, ఖాళీ స్థానానికి అనుగుణంగా ఒక చిహ్నం అవసరం. ఉదాహరణకు, 52 అనేది 5 సార్లు పది ప్లస్ 2 సార్లు ఒకదానిని సూచిస్తుంది, అయితే 502 అనేది 5 రెట్లు వంద ప్లస్ 0 సార్లు పది ప్లస్ 2 సార్లు ఒకదానిని సూచిస్తుంది మరియు అస్పష్టతను తొలగించడానికి సున్నా కీలకం. క్రీస్తుపూర్వం మూడవ సహస్రాబ్దిలోని బాబిలోనియన్లు కూడా గందరగోళాన్ని నివారించడా నికి సున్నాను ఉపయోగించడాన్ని ప్రశంసించారు మరియు గ్రీకులు వారి ఆలోచనను స్వీకరించారు, ఈ రోజు మనం ఉపయోగించే వృత్తాకార చిహ్నాన్ని ఉపయోగించారు. ఏది ఏమైనప్పటికీ, సున్నాకి మరింత సూక్ష్మమైన మరియు లోతైన ప్రాముఖ్యత ఉంది, ఇది అనేక శతాబ్దాల తర్వాత భారతదేశంలోని గణిత శాస్త్రజ్ఞులచే పూర్తిగా ప్రశంసించబడింది. హిందువులు సున్నాకి ఇతర సంఖ్యల మధ్య అంతర పాత్ర కంటే స్వతంత్ర ఉనికి ఉందని గుర్తించారు – సున్నా దాని స్వంత సంఖ్య. ఇది ఏమీ లేని పరి మాణాన్ని సూచిస్తుంది. మొదటి సారి ఏమీ లేని నైరూప్య భావన ఒక స్పష్టమైన సంకేత ప్రాతినిధ్యంగా ఉంది.

## సున్నా భావన

ఆధునిక పాఠకులకు ఇది ఒక పనికిమాలిన దశగా అనిపించవచ్చు, అయితే సున్నా చిహ్నం యొక్క లోతైన అర్థాన్ని అరిస్టాటిల్‌తో సహా గ్రీకు తత్వవేత్తలందరూ విస్మరించారు. ఇతర సంఖ్యల స్థిరత్వానికి భంగం కలిగించినందుకు సున్నా సంఖ్యను చట్టవిరుద్ధం చేయాలని అతను వాదించాడు – ఏదైనా సాధారణ సంఖ్యను సున్నాతో భాగించడం అపారమయిన ఫలితానికి దారితీసింది. ఆరవ శతాబ్దానికి భారతీయ గణిత శాస్త్రజ్ఞులు ఈ సమస్యను త్రోసిపుచ్చలేదు మరియు ఏడవ శతాబ్దపు గణిత శాస్త్రవేత్త బ్రహ్మ గుప్తుడు సున్నాతో భాగించడాన్ని అనంతానికి (ఇన్ఫినిటీకి) నిర్వచనంగా ఉపయోగించాడు

ఐరోపా సత్యం కోసం గొప్ప అన్వేషణను విరమించుకున్నప్పుడు, భారతదేశం మరియు అరేబియా అలెగ్జాండ్రియా నుండి అక్రమంగా తరలించబడిన జ్ఞానాన్ని ఏకీకృతం చేస్తున్నాయి మరియు దానిని కొత్త మరియు మరింత అనర్గళమైన భాషలో పునర్నిర్వచించాయి. అలాగే గణిత పదజాలానికి సున్నాని జోడించడంతోపాటు, వారు ఆదిమ గ్రీకు చిహ్నాలు మరియు గజిబిజిగా ఉండే రోమన్ సంఖ్యలను ఇప్పుడు విశ్వవ్యాప్తంగా ఆమోదించిన లెక్కింపు విధానంతో భర్తీ చేశారు. మరోసారి, ఇది అసంబద్ధంగా వినయపూర్వకమైన ముందడుగుగా అనిపించవచ్చు, అయితే CLVని DCI ద్వారా గుణించడం ప్రయత్నించండి మరియు మీరు పురోగతి యొక్క ప్రాముఖ్యతను అభినందిస్తారు. 155ని 601తో గుణించడం యొక్క సమానమైన పని చాలా సరళమైనది. ఏదైనా క్రమశిక్షణ యొక్క పెరుగుదల ఆలోచనలను కమ్యూనికేట్ చేయగల మరియు అభివృద్ధి చేయగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది మరియు ఇది తగినంత వివరణాత్మక మరియు సరళమైన భాషపై ఆధారపడి ఉంటుంది. పైథాగరస్ మరియు యూక్లిడ్ ఆలోచనలు వారి అసహ్యమైన వ్యక్తీకరణకు తక్కువ సొగసైనవి కావు, కానీ అరేబియా యొక్క చిహ్నాలలోకి అనువదించబడ్డాయి, అవి వికసించి కొత్త మరియు గొప్ప భావనలకు ఫలాలను అందిస్తాయి.

# ప్రభుత్వ నూతన పాలసీలు ఆకర్షణీయం,ఆదర్శం!

■ పెట్టుబడులకు స్వర్గధామంగా నిలవనున్న ఆంధ్రప్రదేశ్ ■ పారిశ్రామిక వేత్తలు,వ్యాపార దిగ్గజాలు తరలివచ్చే అవకాశం ■ విదేశీ కంపెనీలు సైతం పెట్టుబడులతో రాక ■ ఆకర్షిస్తున్న పీపుల్ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పిపిపిపి) ■ %జాబ్ ఫస్ట్ అనే నినాదంతో కీలక పాలసీల రూపకల్పన

నీరుకొండ ప్రసాద్
9849625610




స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆరు కొత్త పాలసీలను రూపొందించి గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు ఆరు కీలక రంగాలకు ఒకేసారి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు కొత్త పాలసీలు ఆకర్షణీయం,ఆదర్శంగా నిలవనున్నాయి. వివిధ రంగాల్లో తీసుకొచ్చిన ఆరు అద్భుత పాలసీలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి తెచ్చిన నూతన పాలసీల ఫలితంగా పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా నిలవనుంది. రాష్ట్ర అభివృద్ధికి ఇదొక శుభపరిణామమని చెప్పాలి. ప్రభుత్వం తెచ్చిన నూతన పాలసీలు పారిశ్రామిక వికాసం పై విశ్వాసం కలిగిస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలు,వ్యాపార దిగ్గజాలు తరలివచ్చేలా, విదేశీ కంపెనీలు సైతం పెట్టుబడులు పెట్టడానికి ఆకర్షణీయంగా, ఆదర్శంగా వున్నాయి .అపారమైన పట్టుదలతో ప్రపంచ నలుమూలలు నుంచి పెట్టుబడులు సాధించి సంపద సృష్టించే దిశ లో వున్నారు సియం చంద్రబాబు. పెట్టుబడులు వెల్లువలా వచ్చేలా నూతన పారిశ్రామిక విధానాలు రూపొందించారు. ప్రధానంగా పీపుల్ పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ పిపిపిపి% పద్ధతిలో తీసుకు రానున్న ప్రైవేటు పారిశ్రామిక పార్కులు రాష్ట్రంలో అభి వృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తాయి అనడంలో సందేహం లేదు. పార్కుల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడం పారిశ్రామిక వేత్తలకు కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. రానున్న ఐదేళ్లలో 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఒక సంకల్పంతో తీసుకొచ్చిన కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతికి సూచికలు కాగలవు. ఈ పాలసీలు రాష్ట్రంలో పారిశ్రామిక వెలుగులు విరజిమ్మనున్నాయి. పారిశ్రామికవేత్తల కు ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలవాలని నిర్ణయించిం ది ప్రభుత్వం. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఆకర్షించి రాష్ట్రం లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఆవిష్కరణలకు దోహదపడేలా నూతన పాలసీలను రూపొందించారు. ఈ నూతన పాలసీలతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడి దారులు బారులు తీరే అవకాశం వుంది. నూతన పారిశ్రామిక పాలసీలు అమల్లోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినవారికి అదనపు ప్రోత్సాహకాలు అందించనున్నారు.ఎంత పెట్టుబడి పెట్టారనేది ముఖ్యం కాదు.ఎన్ని ఉద్యోగాలు,ఎంత ఉపాధి కల్పించారనేదే ప్రాధాన్యంగా జాబ్ ఫస్ట్ అనే నినాదంతో ఈ కీలక పాలసీలను రూపొందించారు. ప్రస్తుత ఎనర్జీ పాలసీలో పెట్టుబడి దారులకు అనేక సానుకూల అంశాలు సోలార్ ఎనర్జీకి 25 శాతం, గ్రీన్ హైడ్రోజన్‌కు 30 శాతం సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీ యం. అలాగే పారిశ్రామికవేత్తలకు ముఖ్యంగా మహిళలకు ప్రకటించిన ఇన్సెంటివ్‌లు గతంలో ఎవరూ ప్రకటించలేదు కూడా.

పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రెడ్‌కార్పెట్ పరిచి స్వాగతం పలికింది ప్రభుత్వం. పారిశ్రామిక రంగానికి చెందిన అనుభవజ్ఞులతో సంప్రదింపులు జరిపి అద్భుత పారిశ్రామిక పాలసీలూ సిద్ధం చేసింది కూటమి ప్రభుత్వం. వ్యాపార కార్యకలాపాలకు అనువుగా దేశంలోనే ది బెస్ట్ బిజినెస్ ఎకో సిస్టంను అభివృద్ధి చేయనుండటంతో పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామంగా నిలవనున్నది. ఆంధ్రప్రదేశ్‌లోనూ పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి తరుణం ఎప్పుడూ రాదు. పెట్టుబడులతో పెట్టుబడిదారుల వ్యాపారంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందనుంది.రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆరు పాలసీలు గేమ్ చేంజర్లుగా నిలవనున్నాయి. పారిశ్రామికవేత్తలకు మళ్లీ నమ్మకం కుదిరేందుకు గాను అమరావతే ఏకైక రాజధానిగా ఉంటుందని ప్రక టించారు. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చెయ్యనున్నారు. జాబ్ ఫస్ట్ – అనే నినాదంతో పారిశ్రామిక విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయ్యడం యువత కు ఉద్యోగ,ఉపాధి కల్పన పై ప్రభుత్వ పట్టుదలకు,చిత్త శుద్ధికి అద్దం పడుతుంది. పెట్టుబడుల ఆకర్షణ.. ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఎలక్ట్రానిక్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ డెవలప్‌మెంట్, ఎంఎస్ ఎం పాలసీ, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పాల సీలను రూపొందించారు.. ఉద్యో గాల కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం, పారిశ్రామికవాడల్లోనూ.. పరిశ్రమల ఏర్పాటులోనూ సామాజిక సమతుల్యతను పాటిస్తూ, మహిళలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను భాగస్వాములను చేయ్యనున్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రమంతా గ్రీన్ ఎనర్జీ హబ్‌గా. నౌకాశ్రయాలను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లుగా మార్చనున్నారు. వన్ ఫ్యామిలీ –వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదంతో ముందుకు వెళ్లాలనిప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాలు చేయడమే కాదు. ఉద్యోగాలు కల్పించే స్థాయికి మన యువత ఎదగాలని. యువత భవిష్యత్తు బంగారం చెయ్యాలని ప్రభుత్వం భావిస్తుంది.రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు,విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తీసుకొచ్చి సంపద సృష్టించి తద్వారా పెరిగిన ఆదాయాన్ని పేదల కోసం ఖర్చు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వం నిర్ణయించింది.అట్లాగే ఏపీ ని ప్రపంచానికే ఆక్వాకల్చర్ హబ్ గా. రాయలసీమ ఫ్రూట్ బాస్కెట్ హబ్‌గా మార్చాలని, పెట్టుబడి లేని సహజసిద్ధ వ్యవసాయా న్ని ప్రోత్సహించి ఆ ఉత్పత్తులకు బ్రాండింగ్ చేయించి, ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, దక్షిణకోస్తా, రాయలసీమల్లో ప్రత్యేక ఎంప్లా య్మెంట్ జోన్లు సృష్టించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.థింక్ గ్లోబల్లీ–యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో యువతకు అవకాశం కల్పించ నున్నారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ క్రమంగా గమ్యస్థానంగా మారుతోందని చెప్పడానికి ఇప్పటికే లులూ, ఒబెరాయ్, బ్రూక్‌ఫీల్డ్, సుజలాన్ వంటి సంస్థలు ముందుకు రావడం, ఇప్పుడు టీసీఎస్ కూడా విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించేందుకు సంసిద్ధం కావడంతో విశాఖ ఐటీ హబ్‌గా మారనున్నదని చెప్పవచ్చు.దీంతో ఉత్తరాంధ్ర యువత ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైవంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. అంతే కాదు అమరావతి కేంద్రంగా రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసి. దానికి అనుబంధంగా విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో జోనల్ ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు .రాయలసీమను అభివృద్ధి కేంద్రంగా మార్చాలని, స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్రానికి గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని, ఉత్తరాంధ్ర ప్రాంతంలో పోర్టులు టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టి ఉపాధి కల్పనతోపాటు రాష్ట్రం అభివృద్ధి,సంపద పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక సంకల్పనతో చంద్రబాబు పారిశ్రామికాంధ్రా ఆవిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నవ్యాంధ్రను జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలవగా, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో అగ్రభాగాన నిలపాలని నిర్ణయించారు .సుదీర్ఘ తీర ప్రాంతం, అపార ఖనిజ సంపద, నౌకాశ్రయాలు, సరసమైన ధరలకు సరిపడా భూమి,మానవ వనరులు, నీరు,విద్యుత్తు, పెట్టుబడి రాయితీలు, మనం కల్పించే సౌలభ్యాలు, ప్రోత్సాహకాలు, నాయకుడి చిత్తశుద్ధి, సమర్థత, క్యారెక్టర్ భారీగా పెట్టుబడులకు వరం కానున్నాయి .ఆకర్షణీయమైన,ఆదర్శ నీయమైన నూతన పారిశ్రామిక పాలసీలు ప్రకటించడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బాటలు వేశారు సియం చంద్రబాబు.విభజన సమయంలో కూడా రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేవు.కానీ చంద్రబాబు కృషితోనే అనేక భారీ పరిశ్రమలు బారులు తీరాయి. అన్నీ కోల్పోయిన రాష్ట్రంలో పెద్దమొత్తంలో పెట్టుబడులు ఆకర్షించి లక్షల మందికి ఉపాధి కల్పించడం చంద్రబాబుకే సాధ్యమైంది ఆనాడు .ఇప్పుడు కూడా పెట్టుబడులు సాధించి రాష్ట్రాభివృద్ధికి బాటలు వెయ్యబోతున్నారు. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత కీలకమైన అడుగులు వేయ్యడం అభినందనీయం. ఎన్నడూ లేనివిధంగా ఒకేరోజు పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడేలా ప్రధానమైన ఆరు పాలసీలు ఆకర్షణీయంగా,ఆదర్శంగా వున్నాయి.రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన సానుకూల పెట్టుబడి వాతావరణాన్ని జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసిన పరిస్థితుల్లో తిరిగి ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునాదులను పటిష్ట పరిచి పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసి ఆర్థికాభివృద్ధిని పెంచడం కోసం సియం చంద్రబాబు కృషి చేస్తున్నారు

# అస్సాం ఒప్పందం సెక్షన్ 6( ఎ) సమర్థనీయం

■ వలసదారులకు భారత పౌరసత్వం మంజూరు ■ బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందే ముందు కూడా భారతదేశానికి వలసలు ■ బంగ్లాదేశీ వలసదారుల ప్రవాహానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సమూహాలు
■ అక్రమ వలసల సమస్యకు రాజకీయ పరిష్కారమన్న రాజ్యాంగ ధర్మాసనం
■ 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ నేతృత్వంలోన జరిగిన ఒప్పందం

జనక మోహన రావు దుంగ
8247045230



సెక్షన్ 6( ఎ) మీద నిన్న సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు చాలా కీలకమైంది. గౌరవ భారత ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ సుందరేస్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం నాడు 4:1 మెజారిటీ తీర్పుతో అస్సాంలోని అక్రమ వలసదారులకు భారత పౌరసత్వం మంజూరుకు సంబంధించిన పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6(ఎ) రాజ్యాంగ చెల్లుబాటును సమర్థించింది. అసోం ఒప్పందం అక్రమ వలసల సమస్యకు రాజకీయ పరిష్కారమని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ జె బి పార్థివాలా మాత్రం ఈ సెక్షన్ ఏకపక్షంగా ఉందని రాజ్యాంగ పరం గా చెల్లుబాటు కాదంటూ మైనారిటీ తీర్పు ఇచ్చారు.

**సెక్షన్ 6( ఎ) అంటే ఏమిటి ?**

1985 నాటి అస్సాం ఒప్పందాన్ని అనుసరించి 1985 పౌరసత్వ (సవరణ) చట్టంలో భాగంగా సెక్షన్ 6 (ఎ) రూపొందించబడింది. అస్సాం ఒప్పందం అనేది 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం, ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్, ఆల్ అస్సాం గణ సంగ్రామ్ పరిషత్ చర్చలు జరిపి అస్సాం ఒప్పందాన్ని రూపొందడం జరిగింది. అస్సాం స్టూడెంట్స్ యూనియన్ , ఆల్ అస్సాం గణ సంగ్రామ్ పరిషత్ లు 26 మార్చి 1971న పశ్చిమ పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ విడిపోయిన తర్వాత బంగ్లాదేశీ వలసదారుల ప్రవాహానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సమూహాలు. ఈ త్రైపాక్షిక ఒప్పందం సెక్షన్ 6(ఎ )అస్సాం కోసం ఒక ప్రత్యేక నిబంధనను రూపొందించింది. పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 (ఎ) ప్రకారం 1 జనవరి 1966 నుండి 25 మార్చి 1971 మధ్య భారతదేశంలోకి ప్రవేశించి అస్సాంలో నివసిస్తున్న వ్యక్తులు తమను తాము పౌరులుగా నమోదు చేసుకోవడానికి అనుమతించబడతారు. రాష్ట్రంలో "సాధారణంగా నివాసం" ఉన్న విదేశీయులు 10 సంవత్సరాల పాటు ఓటు వేయలేరు తప్ప భారతీయ పౌరుల అన్ని హక్కులు, బాధ్యతలను కలిగి ఉంటారు.

**కట్–ఆఫ్ తేదీ ఎందుకు అవసరం?**

పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి దారితీసిన బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం, భారతదేశానికి వలస వచ్చినవారి భారీ ప్రవాహాన్ని చూసింది. 1971లో తూర్పు పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందే ముందు కూడా భారతదేశానికి వలసలు మొదలయ్యాయి. అందుచేత ఈ కట్ ఆఫ్ తేదీ అవసరం.


**పౌరసత్వ చట్టం 1955 అంటే ?**

భారతదేశంలో పౌరసత్వ విషయాలను నియంత్రించేందుకు పార్లమెంటు పౌరసత్వ చట్టం 1955ను రూపొందించింది. ఇది భారత పౌరసత్వాన్ని ఎవరు పొందవచ్చో, ఏ ప్రాతిపదికన పొందవచ్చో నియంత్రిస్తుంది. అక్రమ వలసదారులు భారత పౌరసత్వం పొందడం నిషేధించబడింది. పౌరసత్వ చట్టం – 1955 అమలులోకి వచ్చినప్పటి నుండి ఆరుసార్లు సవరించబడింది. 1986, 1992, 2003, 2005, 2015, 2019 సంవత్సరాల్లో సవరణలు జరిగాయి. చివరిసారిగా 2019లో తాజా సవరణ ఏంటంటే " 31 డిసెంబర్ 2014లో లేదా అంతకు ముందు భారతదేశంలోకి ప్రవేశించిన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన్, పార్సీ, క్రైస్తవ వర్గాలకు చెందిన కొంతమంది అక్రమ వలసదారులకు పౌరసత్వం మంజూరు చేయబడింది.

**కీలకం ఎందుకు ?**

ఈ తీర్పు చాలా కీలకమైంది. మిగతా రాష్ట్రాల కంటే అస్సాంలో ఎక్కువ వలసలు ఉన్నాయి. అక్రమ వలసలకు అస్సాం ఒప్పందం రాజకీయ పరిష్కారాన్ని చూపింది. కేవలం అస్సాంకే ఈ నిబంధన ఉండడం కీలకం.

# కాలుష్యం కోరల్లో 'యమునా' నది



ఒకప్పుడు యయునా నది జలాలంటే పవిత్రమైనవిగా భావించేవారు. హిమాలయాల నుంచి వచ్చే స్వచ్ఛమైన జలాలు ఇవి. కానీ, ఇప్పుడు యమునా జలాలంటే కాలుష్యానికి ఆలవాలం. జనాభా పెరగడం, స్వాతంత్ర్యానంతరం నదీ తీరాన పారిశ్రామికీకరణ విపరీతంగా జరగడంతో నది కాలుష్యం కాలక్రమేణా పెరుగుతూ వచ్చింది. మానవ, పారిశ్రామిక వ్యర్థాలన్నీ నదిలోకి చేరి కాలుష్యానికి యమునా నది కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ముఖ్యంగా దేశ రాజధాని దిల్లీ సమీపంలో యమునా నది మురుగు కాల్వను తలపిస్తుంటుంది. పారిశ్రామిక వ్యర్థాల కారణంగా నది నురగలు తేలుతూ దర్శనమిస్తోంది.దిల్లీ సమీపంలో ప్రవహించే ఈ నది నీటిని నేరుగా తాగడం, పంటలకు వాడటం ప్రమాదకరమని నిపుణుల పరిశీలనలో తేలింది.ఈ నీళ్లు తాగడానికి కాదు గదా కనీసం స్నానానికి కూడా పనికి రావని, మానవ వ్యర్థాలు సాధారణ స్థితికంటే 500 రెట్లు అధికంగా ఉన్నాయని దిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీ (డీపీసీసీ) ప్రభుత్వానికి నివేదికలో తెలియజేసినప్పటికీ నదీ జలాలను కాలుష్యకారకాలు బారిన పడకుండా రక్షించడం లో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి.

దిల్లీ నగరపు ప్రధాన తాగు నీటి మూలాల్లో యమున ప్రధానమైంది. అలాగే ఆగ్రా, మధుర, అలహాబాద్ నగరాలు కూడా తాగునీటి కోసం యమునా నది నీటి మీదే ప్రధానంగా ఆధారపడతాయి. దిల్లీ నగరానికి అవసరమైన తాగునీటిలో సగం వాటాను అందించే యమునా నది, దేశంలోనే అత్యంత కాలుష్యపూరిత నదుల్లో ముందువరసలో ఉంది. ఈ కాలుష్యంలో 70 నుంచి 80 శాతం దిల్లీ సమీపంలో ఈ నది ప్రవహి ంచే 22 కిలోమీటర్ల పరిధిలోనే చేరుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.యమునా నదీ జలాలను శుద్ధిచేసే కార్యక్రమం లో భాగంగా 'యమునా యాక్షన్ ప్లాన్' పేరుతో 1992 నుంచి ప్రణాళికలు రూపొందించి, ఇందుకోసం వేల కోట్ల రూపాయల వ్యయంతో ప్రాజెక్టులు చేపడుతున్నా కాలుష్యంలో తగ్గుదల కనిపించడం లేదు. భారతీయ పురాణాల్లో ప్రముఖంగా ప్రస్తావన చేయబడి హిందువులు పవిత్రంగా భావించే సప్త నదుల్లో ఒకటిగా ఎంతో విశిష్టత కలిగిన యమునానది నానాటికీ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతూ కాలుష్యంతో మగ్గుతోంది.దేశ రాజధాని ప్రజల నీటి అవసరాలను, ఆరోగ్యాన్ని అలాగే పర్యాటక ప్రాభవాన్ని దృష్టిలో ఉంచుకుని యమునా నది ప్రక్షాళనకు శాశ్వత ప్రాతిపదికిన కార్యాచరణ రూపొందించి కాలుష్యం బారినుండి కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి .

– అప్పన్న గొనప , 9440733620

# కారుణ్య నియామకాల విధానాన్ని అమలు చేయాలి

2013లో ఆంధ్ర ప్రదేశ్ మోడల్ పాఠశాలల వ్యవస్థ ప్రారంభం అయ్యి రెగ్యులర్ ఉపాధ్యాయుల పోస్టింగ్ జరిగే సమయానికి ఎటువంటి సర్వీస్ నిబంధనలు లేవు. అప్పటికి కొత్తగా ఏర్పడిన ఈ ఆదర్శ పాఠశాలల వ్యవస్థ ( మోడల్ స్కూల్స్ సిస్టమ్) రిక్రూట్మెంట్ విధానంలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ప్రిన్సిపల్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ అనే కొత్త క్యాడర్ తో , రెగ్యులర్ పే స్కేల్స్ తో ఉపాధ్యాయుల నియామకం జరిగింది. కొత్తగా ఏర్పడిన వ్యవస్థ కనుక సర్వీస్ నిబంధనల అమల్లో, కారుణ్య న్యాయమకాల విధానం అమల్లో, ఇతర పాలసీ నిర్ణయాల అమల్లో కొంత జాప్యం జరిగింది అని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలు పలు సందర్భాల్లో తెలియజేస్తున్నాయి . అనేక సంవత్సరాలు గడిచిపోతున్నా నేటికీ ఆదర్శ పాఠశాల వ్యవస్థకు సంబంధించి సర్వీస్ నిబంధనలతో ముడిపడిన అనేక అంశాలకు స్పష్టత లేదు. ముఖ్యంగా విధుల్లో చేరి 12 సంవత్సరాలు కాలం అవుతున్నప్పటికీ నేటికీ సర్వీస్ నిబంధనలు లేకపోవడం వలన చనిపోయిన రెగ్యులర్ ఉపాధ్యాయుల కుటుంబాలు నష్టపోయాయి. ప్రారంభంలో మోడల్ స్కూల్ వ్యవస్థకు కారుణ్య నియామకాల విధానం లేకపోవడం ఆ బాధిత కుటుంబాలకు పెద్ద సమస్యగా మారింది. ఒక రెగ్యులర్ ఉపాధ్యాయుడు సర్వీస్ లో ఉండగా చనిపోతే అదే వ్యవస్థలో కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించడం సర్వసాధారణ విషయం. చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబానికి ప్రభుత్వమే ఆసరా గా నిలిచి "కారుణ్య నియామకాల విధానాన్ని" అన్ని మేనేజ్మెంట్ల సిబ్బందికి ప్రవేశపెట్టింది. మోడల్ స్కూల్స్ లో మాత్రం ఈ కారుణ్య నియామకాల విధానం ఇంకా అడాప్ట్ కాలేదు. ఆదర్శ పాఠశాల వ్యవస్థ ప్రస్తుతం విద్యా శాఖలో అంతర్భాగంగా ఉన్నప్పుడు విద్యా శాఖలో ఏదైనా విభాగంలో కారుణ్య నియామకాలు ఇవ్వాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. 21 మంది రెగ్యులర్ ఉపాధ్యాయుల కుటుంబాలని ఆదుకోవాలని అనేక సంవత్సరాలుగా చేస్తున్న విజ్ఞప్తులను, ప్రాతినిధ్యాలను చేసిన సందర్భాలను పరిగణనలోకి తీసుకొని మోడల్ స్కూల్ రెగ్యులర్ ఉపాధ్యాయుల కుటుంబాల సభ్యులకు అర్హతతో కూడిన కారుణ్య నియామకాలు ఇచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి. కారుణ్య నియామకాలు విధానాన్ని మోడల్ స్కూల్స్ వ్యవస్థలో కూడా అడాప్ట్ చేసుకొని కారుణ్య నియామకాలు ఇవ్వడానికి అవసరమైన ప్రతిపాదనలు ద్వారా ఆ కుటుంబాలకు మేలు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆదర్శ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే విద్యాశాఖలో ఒక భాగంగా ఉన్నాయి. 164 ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన ఈ అంశాలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఉపాధ్యాయ కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. టీచర్ ఎమ్మెల్సీలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలు కూడా ఆదర్శ పాఠశాలల సమస్యల పై దృష్టి పెట్టాలని, దీర్ఘకాలిక పెండింగ్ అంశాలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు.

బి సురేష్ , 8790897345

## జీవో నంబర్ 48ను రద్దు పరచాలి

భీమిలిదగ్గర శారదాపీఠం కొరకు ఇచ్చినస్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలి .ఈశుభసమయం కొరకు ఐదేళ్లు ఎదురుచూశాను , ఈసమయముకొరకు ఈపీఠముచుట్టు ఉన్న పక్షులు , పిట్టలు , చెట్లు , అన్నీ ఎదురుచూశాయి అని అప్పటిముఖ్యమంత్రి జగన్ను ముద్దుపెట్టుకున్న శారదా పీఠాధిపతి స్వరూపానందకు 2021 లో భీమిలి మండలం కొత్తవలస వద్ద 250 కోట్లవిలువైన భూమిని ఈదొంగ స్వామికి దారాదత్తం చెయ్యటాన్ని తక్షణమే ఆపాలి. జివో నంబరు 48 ని రద్దుపరచాలి.భీమిలి కి సమీపంలోని సర్వేనంబరు 102/2లో 7 .50 ఎకరాలు , సర్వేనంబరు 103లో 7.50 ఎకరాలు మొత్తం 15 ఎకరాలు భూమిని, ఎకరం లక్షచొప్పున 15 ఎకరాలు 15 లక్షలకు భూమిని చదును చేసి , అక్కడవరకు ప్రభుత్వ ఖర్చుతో రోడ్డువేసి ,తన రాజగురువు అయిన స్వరూపానందకు , 250 కొట్ల భూమిని అధ్యాత్మిక కేంద్రం పేరుతొ జగన్ అప్పగించాడు.అయితే తరువాత ఆభూమిని అధ్యాత్మిక కేంద్రానికి బదులు వాణిజ్యకేంద్రంగా మార్చుకొని , రియల్ ఎస్టేటు గా మార్చుకునేందుకు అప్పటి ప్రభుత్వానికి స్వరూపనంద లేఖ వ్రాశాడు.మరలా జగన్ వచ్చిఉంటే ఈపాటికి స్వరూ పానంద కొరిక తీరిఉండేది.ఇదేస్వరూపానంద 2014 లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు , చంద్రబాబు ప్రమాణం చేసిన ముహుర్తం మంచిదికాదు , విజయవాడలో రోడ్డు వెడల్పుచేసే సందర్బంలో కొన్ని గుడులు పడగొట్టాడు , అందుకె 2019 లో ఓడిపొయాడు అని , తన అక్కసును వెళ్లగక్కాడు.తరువాత జగన్ను ముద్దు పెట్టుకున్నాడు.కనుక ప్రభుత్వము తక్షణమె బీమిలి దగ్గర స్వరూపానందకు ప్రభుత్వభూమి ఇచ్చిన జివోను రద్దుపరచాలి.అయిన స్వరూపనంద సన్యాసి కదా ! సన్యాసికి కొట్లాదిరూపాయల భూములు ఎందుకూ ? వేలకోట్ల రూపాయలు ఎందుకూ ? రాజమందిరాలను మరపించె ఆశ్రమాలెందుకు ? నిజమైన సన్యాసి అయితే ఆకలేస్తే భిక్షందేహి అని అడుక్కొవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య. 9290617819

సూర్య
హైదరాబాద్
శనివారం
19 అక్టోబర్ 2024



● ఎయిర్ పోర్టు లో దిగిన వెంటనే వీసా పొందే చాన్స్
● వీసా-ఆన్-అరైవల్ పథకాన్ని యూఏఈ ప్రారంభించినట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడి

# భారతీయులకు యూఏఈ బంపర్ ఆఫర్



దుబాయ్: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు వెళ్లే భారతీయులు ఇక సులువుగా వీసా పొందవచ్చు. యూఏఈలో దిగిన వెంటనే వీసా పొందే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఇందుకోసం వీసా-ఆన్-అరైవల్ను యూఏఈ ప్రారంభించినట్లు అక్కడున్న భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. అర్హత కలిగిన భారతీయ పౌరులు.. 14 రోజుల వ్యవధితో కూడిన వీసాను యూఏఈ ఎయిర్పోర్టులోనే పొందే అవకాశం ఉంటుందని తెలిపింది. వీసా-ఆన్-అరైవల్ సదుపాయానికి సంబంధించి పలు అంశాలను భారత్ రాయబార కార్యాలయం వెల్లడించింది.

అమెరికా జారీచేసిన గ్రీన్ కార్డు లేదా చెల్లుబాటయ్యే వీసా, యూరోపియన్ యూనియన్ దేశాలు, యూకే దేశాలు ఇచ్చిన రెసిడెన్స్, వీసాలు కలిగి ఉన్నవారు వీటిని పొందవచ్చు. పాస్పోర్టు కనీసం 6 నెలల క్రితం జారీచేసిదే ఉండాలి. తొలుత 14 రోజుల వ్యవధితో కూడిన వీసా పొందవచ్చని, మరో 14రోజులు పొడిగించుకునే అవకాశం ఉంటుంది. లేదా పొడిగింపునకు వీలుకాని 60 రోజుల వ్యవధితో కూడిన వీసాను తీసుకునే వెసులుబాటు ఉంది.

## దీపావళికి దేశవ్యాప్తంగా 15 భారీ ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన



●వారణాసిలో మోడీ దీపావళి పండుగ ● దీపావళి సందర్భంగా సొంత నియోజకవర్గానికి వేల కోట్ల కానుకలు ● వారణాసిలో ఆరు గంటలపాటు బస చేయనున్న ప్రధాని మోడీ ● దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన 15 ప్రాజెక్ట ప్రారంభోత్సవం ●రూ.2,874.17కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన ● సిగ్రా స్టేడియంలో బహిరంగ సభలో ప్రసంగించనున్న మోడీ

ఢిల్లీ: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్టను చేపట్టనున్నారు. రూ.380.13 కోట్లతో 15 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, రూ.2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచే దేశంలోని 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. బాగ్డోగ్రా (బెంగాల్), దర్భంగా (బీహార్), ఆగ్రా (యూపీ) విమానాశ్రయాల్లో కొత్త సివిల్ ఎన్క్లేవ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. వాటి అంచనా వ్యయం రూ.3,041 కోట్లు. ఇది కాకుండా, రేవా ఎయిర్పోర్ట్లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, మా మహామాయ ఎయిర్పోర్ట్ అంబికాపూర్లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, సర్సావా ఎయిర్పోర్ట్లో సివిల్ ఎన్క్లేవ్ నిర్మాణ ప్రాజెక్టులను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. వీటి కోసం రూ.255.18 కోట్లు ఖర్చు చేయనున్నారు.

**వారణాసి నుంచి ప్రారంభించే పథకాలు, ప్రాజెక్టులు:**
ఆర్జే శంకర కంటి ఆసుపత్రి రూ.90 కోట్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ పునరాభివృద్ధి, సిగ్రా %-% రూ.216.29 కోట్లు, రానాఘ్లో పర్యాటక పునరాభివృద్ధి పనులు %-% రూ.90.20 కోట్ల సీఐపీఈటీ కాంప్లెక్స్, కర్సాడలో హాస్టల్ నిర్మాణం రూ.13.78 కోట్లు, డా. భీమ్రావ్ అంబేద్కర్ స్పోర్ట్స్ స్టేడియం హాస్టల్ మరియు పెవిలియన్ నిర్మాణం రూ. 12.99 కోట్లు, వారణాసి నగరంలోని 20 పార్కుల సుందరీకరణ, పునరాభివృద్ధి పనులు రూ. 7.85 కోట్లు, ఐటీఐ చౌకఘాట్, ఐటీఐ కరౌండిలో హైటెక్ ల్యాబ్ నిర్మాణం రూ. 7.08 కోట్లు, వారణాసిలోని సెంట్రల్ జైలులో బ్యారక్ల నిర్మాణ పనులు %-% రూ. 6.67 కోట్లు, కర్సాడలోని సీఐపీఈటీ కాంప్లెక్స్లో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ నిర్మాణం రూ. 6.00 కోట్లు, బాణాసుర్ టెంపుల్, గురుధామ్ టెంపుల్లో టూరిజం అభివృద్ధి పనులు రూ. 6.02 కోట్లు, ట్రూల్ జైలు నిర్మాణ పనులు, 48 మంది ఉద్యోగుల నివాస భవనాలు రూ. 5.16 కోట్లు
టౌన్ హాల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు రూ. 2.51 కోట్లు
భర్తరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నివాస భవనాల నిర్మాణం %-% రూ. 2.16 కోట్లు
కమ్యూనిటీ హెల్త్ సెంటర్, చిరాయిగావ్ రూ.1.93 కోట్లు
కాకరమట్ట ఫ్లైఓవర్ క్రింద పార్కింగ్ నిర్మాణం రూ.1.49 కోట్లు.
మోదీ శంకుస్థాపన చేయనున్న ప్రాజెక్టులు:
బాబత్పూర్లో లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం (వారణాసి) విస్తరణ, టెర్మినల్ భవనం రూ. 2870 కోట్లు
కస్తూర్బా గాంధీ విద్యాలయం, అరజిలైన్లో ఎడ్యుకేషనల్ బ్లాక్ మరియు బాలికల హాస్టల్ నిర్మాణం రూ. 4.17 కోట్లు.

## మరోసారి మోడీ రష్యా పర్యటన

● 22, 23వ తేదీల్లో రష్యాకు మోడీ ● నాలుగు నెలల్లో రెండోసారి రష్యాకు
● కాజాన్లో జరిగే 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొననున్న ప్రధాని



ఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి రష్యా పర్యటనకు వెళ్లబోతున్నారు. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు బ్రిక్స్ సదస్సుకు మోడీ హాజరుకానున్నారు. అక్టోబర్ 22-23 తేదీల్లో కాజాన్లో జరిగే 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు మోడీ మాస్కోలో రష్యాలో పర్యటించనున్నారు. కజాన్లో జరిగే బ్రిక్స్ సదస్సు రష్యా అధ్యక్షతన జరుగుతోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పర్యటనలో భాగంగా మోడీ బ్రిక్స్ సభ్యదేశాల అధినేతలతో భేటీ కానున్నారు. "గ్లోబల్ డెవలప్మెంట్ కోసం భద్రత, బహుపాక్షికత బలోపేతం చేయడం" అనే థీమ్తో ఈ సమావేశాలు జరగబోతున్నాయి. ఈ సమ్మిట్ కీలకమైన ప్రపంచ సమస్యలను చర్చించడానికి వేదికగా మారుతుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**బ్రిక్స్ సదస్సు:** ఇకపోతే, సెప్టెంబర్ నెలలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్, కజాన్లో జరిగే బ్రిక్స్ సదస్సుకి ప్రధాని మోడీకి ఆహ్వానం పంపారు. బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్తో పుతిన్ భేటీ అయ్యారు. అంతకుముందు ప్రధాని మోడీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత జూలైలో భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రష్యాకు వెళ్లారు. కాగా.. నాలుగు నెలల్లోని ప్రధాని మోడీ రష్యా వెళ్లడం ఇది రెండోసారి. బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా) దేశాల నాయకులు 2006లో రష్యాలోని సెయింట్ పీటర్స్బర్గ్లో మొదటిసారిగా సమావేశమయ్యారు. ఆ తర్వాత 2010లో సౌత్ ఆఫ్రికా ఈ గ్రూపులో చేరడంతో బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా) గా పేరులో మార్పు జరిగింది. ఈ కూటమికి ప్రపంచ జనాభాలో 41 శాతం, జీడీపీలో 24 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 16 శాతానికి పైగా వాటా ఉంది. ప్రపంచంలో ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్ని ఒక చోట చేర్చే ముఖ్యమైన సమూహంగా ఉంది.

## కర్నాటక సీఎం చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

● మైసూరు ముడా కార్యాలయంలో ఈడీ సోదాలు ● ముడా భూముల కేటాయింపులపై దర్యాప్తు చేస్తున్న ఈడీ ● స్థలాల కేటాయింపుల్లో సీఎం కుటుంబీకులు లబ్ధి పొందినట్లు ఆరోపణలు ● ముడా భూములను ఇప్పటికే తిరిగిచ్చేసిన సీఎం సతీమణి



బెంగళూరు: మైసూర్ అర్బన్ డవలప్మెంట్ ఆథారిటీ కుంభకోణంలో కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. మైసూరులోని ముడా కార్యాలయంలో ఈడీ అధికారులు శుక్రవారంనాడు సోదాలు చేపట్టారు. మూడా భూముల కేటాయింపు వ్యవహారంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యులు, పలువురు అధికారుల ప్రమేయంపై ఆరోపణల నేపథ్యంలో ఈడీ తనిఖీలు సంచలనం సృష్టిస్తున్నాయి.
ముడా కమిషనర్ రఘునందన్ సహా పలువురు అధికారులను దర్యాప్తు బృందం కలిసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. సెంట్రల్ పారామిలటరీ పోలీసుల భద్రతతో ఈడీ అధికారులు ముడా కార్యాలయంతో పాటు మైసూరులోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అయితే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లలో కానీ, వారి సంబంధీకుల ఇళ్లలో కానీ సోదాలు జరపలేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రెండ్రోజుల క్రితం ముడా అథారిటీ ఛైర్మన్ కె.మరిగౌడ తన ఉద్యోగానికి రాజీనామా చేయడం సంచలనమైంది. సిద్ధరామయ్యకు ఆయన సన్నిహితుడనే పేరుంది. అనారోగ్యం కారణంగానే మరిగౌడ రాజీనామా చేసినట్టు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

**కేసు పూర్వాపరాలు:** ముడాకు చెందిన 14 స్థలాలను సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతికి కేటాయించడంపై ముఖ్యమంత్రి కొద్దికాలంగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సీఎంపై వచ్చిన ఆరోపణలపై విచారణకు గవర్నర్ అనుమతించడం సంచలనమైంది. దీనిపై సిద్ధరామయ్య హైకోర్టులో సవాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే లోకాయుక్త పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది పేర్లు చేర్చారు.
ముడా స్కామ్ ఆరోపణలతో తన ప్లాట్లను సిద్ధరామయ్య భార్య తిరిగి ముడాకు అప్పగించారు. తనపై వచ్చిన ఆరోపణలను సిద్ధరామయ్య ఖండించారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే తనపై కేసులు బనాయించారని చెబుతున్నారు.

## లెబనాన్కు భారత్ ఆపన్న హస్తం

● యుద్ధంతో దెబ్బతిన్న లెబనాన్ 33 టన్నుల వైద్య సామగ్రి పంపిన భారత్



ఢిల్లీ::యుద్ధంతో అతలాకుతలమైన లెబనాన్కు భారత్ ఆపన్నహస్తం అందించింది. భారత్ నుంచి లెబనాన్కు 33 టన్నుల వైద్య సామగ్రిని పంపుతున్నారు. లెబనాన్కు మానవతా సహాయాన్ని పంపుతున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన తెలిపింది. దీంతో భాగంగా ఈరోజు 11 టన్నుల వైద్య సామాగ్రి మొదటి సరుకు పంపబడింది. కార్డియోవాస్కులర్ డ్రగ్స్, ఎన్ఎస్ఏఐడీలు (నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్), యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్లు, యాంటీబయాటిక్స్, మత్తుమందులతో సహా వివిధ రకాల ఔషధ ఉత్పత్తులను ఈ సరుకులో చేర్చారు. లెబనాన్లో కొనసాగుతున్న ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయం అందించడానికి భారతదేశం ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వైద్య సహాయం యొక్క స్వభావాన్ని ధృవీకరించింది.

**విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల:** విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో, ఈ సరుకులో గుండె జబ్బులకు మందులు ఉన్నాయని పేర్కొంది. వైద్య సామాగ్రి యొక్క అదనపు సరుకులు త్వరలో పంపబడతాయని.. తక్షణ ఆరోగ్య అవసరాలను నిర్వహించగల దేశం యొక్క సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని తెలిపింది. మిగిలిన సామాగ్రి రెండు, మూడో విడతల వారీగా సరుకులును రాబోయే వారాల్లో రవాణా చేయనున్నట్లు భావిస్తున్నారు.

**వైమానిక దాడులలో ఇప్పటివరకు 2,000 మందికి పైగా మృతి:** హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులలో ఇప్పటివరకు 2,000 మందికి పైగా లెబనీస్ పౌరులు మరణించారు. వేలాది మంది గాయపడ్డారు. నిరంతర దాడుల కారణంగా లెబనాన్ వైద్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దక్షిణ బీరుట్లోని కొన్ని ప్రాంతాలు ఈ దాడితో పూర్తిగా ధ్వంసమయ్యాయి. అటువంటి పరిస్థితిలో, లెబనాన్లో వైద్య సామాగ్రి కొరత ఉంది. భారతదేశం నుంచి ఈ సహాయం దానికి గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది.

**ఇజ్రాయెల్ దాడి కారణంగా లెబనాన్లో సంక్షోభం:** పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులకు సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మాట్లాడాలని లెబనాన్ గతంలో భారత్కు పిలుపునిచ్చింది. భారతదేశంలోని లెబనీస్ రాయబారి రబీ నరష్ లెబనాన్కు వైద్య సామాగ్రి కోసం భారతదేశం యొక్క మానవతా సహాయాన్ని ప్రశంసించారు. ఇంతలో, దక్షిణ లెబనాన్లో ఉన్న బహుళజాతి శాంతి పరిరక్షక దళం ఇజ్రాయెల్ చర్యను పశ్చిమాసియా దేశం యొక్క సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. బహుళజాతి శాంతి పరిరక్షక దళం దీనిని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701 ఉల్లంఘనగా తెలిపింది

## సుప్రీంకోర్టులో అన్ని కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం

● విచారణలు ప్రజలు వీక్షించేలా త్వరలో ఒక యాప్ ● ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్న న్యాయ అధికారులు ● లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి ● రెండేళ్ల క్రితం ప్రారంభమైన రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారాలు
● త్వరలో యూట్యూబ్ వేదికగా అన్ని కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్



ఢిల్లీ: సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు.రెండేళ్ల క్రితం ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన వర్సెస్ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి.అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టువిచారణ జరిపింది.భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## ప్రియాంకపై నటి ఖుష్బూ పోటీ

● వాయనాడ్ పార్లమెంటు ఉప ఎన్నికపై బీజేపీ కసరత్తు ● రాహుల్ గాంధీ రాజీనామాతో ఖాళీ అయిన వాయనాడ్ లోక్ సభ స్థానం ● కమ్యూనిస్టుల తరపున బలమైన అభ్యర్థి సత్యన్ మొఖేరి
● రసవత్తరంగా మారనున్న త్రిముఖ పోటీ ● నవంబర్ 13న ఉప ఎన్నిక



తిరువనంతపురం: కేరళలోని వాయనాడ్ లోక్సభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పై నటి ఖుష్బూ ను పోటీకి దించాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వాయనాడ్తోపాటు, ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీ నుంచి కూడా పోటీచేసి రెండు చోట్ల విజయం సాధించారు. దాంతో వాయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో వాయనాడ్ లోక్సభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ నుంచి ప్రియాంకాగాంధీని బరిలో దించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకాగాంధీపై నటి కుష్బూ సుందర్ను బరిలో దించాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై కుష్బూ సుందర్ స్పందించారు. ఎన్నికల వేళ ఇలాంటి పుకార్లు వస్తూనే ఉంటాయన్నారు. ఇది కూడా పుకారే అని చెప్పారు. అయితే ఒకవేళ పార్టీ ఆదేశిస్తే తాను ప్రియాంకాగాంధీపై పోటీ చేయడానికి సిద్ధమేనని తెలిపారు. వాయనాడ్ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగనుంది. ఎందుకంటే అక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీ కూడా బలమైన అభ్యర్థిని బరిలో దించింది. తమ అభ్యర్థి సత్యన్ మొఖేరీ బరిలో దిగుతారని ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. కాగా వాయనాడ్ లోక్సభ స్థానానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 23న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్లతోపాటే ఓట్లను లెక్కించి ఫలితాన్ని వెల్లడించనున్నారు.

## ఢిల్లీ మాజీ మంత్రికి బెయిల్

● మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ ● రెండేళ్ల తర్వాత ఆప్ నేత సత్యేందర్ జైన్కు బెయిల్ ఇచ్చిన ఢిల్లీ కోర్టు ● 2022 మే 30న మాజీ మంత్రిని అరెస్టు చేసిన ఈడీ ● రూ.4.81కోట్లు ముట్టినట్లు అభియోగాలు

ఢిల్లీ: ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం దిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. దిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు గత నెల సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17నెలల పాటు జైల్లో ఉన్న దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## బందీలను అప్పగిస్తే యుద్ధం ఆపేస్తాం

● ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటన



గాజా: గత ఏడాది అక్టోబరు 7 నాటి దాడుల సూత్రధారి.. హమాస్ మిలిటెంట్ గ్రూప్ అధినేత యహ్యా సిన్వర్ను ఇజ్రాయెల్ హతమార్చినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ బందీలను వదిలేస్తే రేపే యుద్ధం ముగిస్తామని పేర్కొన్నారు. గాజా పౌరులను ఉద్దేశిస్తూ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదిలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా తమ పౌరులను వదిలిన హమాస్ తీవ్రవాదులకు బయటకు వచ్చి జీవించే అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమరుస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. 'వేలాది మంది ఇజ్రాయెల్ పౌరులను హతమర్చిన హంతకుడు మరణించాడు. ఇది అతిపెద్ద విజయంగా నేను భావిస్తున్నా. ఇది గాజాతో యుద్ధం ముగింపు కాదు.. ఇప్పుడే ముగింపు దశ ప్రారంభమైంది' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ దళాలను ఆయన ప్రశంసించారు. సిన్వర్

**మరణంతో న్యాయం జరిగింది: కమలాహారిస్:** హమాస్ మిలిటెంట్ గ్రూప్ అధినేత సిన్వర్ మృతిపై అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ స్పందించారు. సిన్వర్ మరణంతో న్యాయం జరిగిందని వ్యాఖ్యానించారు. అలాగే ఇది గాజాతో యుద్ధం ముగింపు పలికేందుకు మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. 'ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంటుంది. బందీలు విడుదలవడంతో పాటు గాజాలో బాధలు తొలగిపోతాయి' అని హారిస్ పేర్కొన్నారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్పై మరణకాండకు యహ్యా సిన్వర్ సూత్రధారి. ఈ ఘటనలో 1,200 మంది ఇజ్రాయెల్ వాసులు చనిపోగా.. 250మందిని హమాస్ మిలిటెంట్లు బందీలుగా తీసుకెళ్లారు. దీంతో సిన్వర్ జాడ తెలుసుకునేందుకు ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రయత్నించింది. ఈక్రమంలో దక్షిణ గాజాలో బుధవారం ముగ్గురు హమాస్ మిలిటెంట్లను ఇజ్రాయెల్ హతమార్చింది. అందులో సిన్వర్ ఉన్నట్లు డీఎన్ఏ ద్వారా ధ్రువీకరించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

● మంత్రి పొంగలేటితో కేంద్ర గృహ నిర్మాణ శాఖ జాయింట్ సెక్రటరీ, కులదీప్ నారాయణ్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రానికి వీలైనంత వరకు సహాయాన్ని అందించాలని రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ, కులదీప్ నారాయణ్ శుక్రవారం నాడు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడచిన పది సంవత్సరాలలో పేదల ఇళ్ళ నిర్మాణాలను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ,ఎంతో మంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ,వారందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల ప్రకారమే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలు ఉన్నాయి కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వప్రాధ్యాన్నతలను గుర్తించి అవసరం మేరకు రాష్ట్రానికి ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో డేరా బాబాకు షాక్

● గురుగ్రంథ్ సాహిబ్ ను అపవిత్రం చేశారనే ఆరోపణలపై కేసు
● పంజాబ్- హర్యానా హైకోర్టు స్టేను తొలగించిన అత్యున్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ: డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ కు సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. 2015లో గురుగ్రంథ్ సాహిబ్ను అపవిత్రం చేశారనే ఆరోపణలపై నమోదైన కేసుపై పంజాబ్- హర్యానా హైకోర్టు ఇచ్చిన స్టేను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారంనాడు తొలగించింది. దీంతో ఈ కేసు తిరిగి విచారణకు రానుంది. సుప్రీంకోర్టు 'స్టే' ఎత్తివేడంతో పాటు నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని డేరాబాబాను ఆదేశించింది. బర్గారీలో గురుగ్రంథ సాహెబ్ను అపవిత్రం చేశారనే ఆరోపణలను డేరా బాబా ఎదుర్కొంటున్నారు. దీనిపై మూడు కేసులు నమోదు కాగా, విచారణపై హైకోర్టు గత మార్చిలో స్టే ఇచ్చింది. దీనిని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. డేరా బాబాకు ఇప్పటికే హత్యాచారం, హత్య కేసులో 20 ఏళ్ల జైలుశిక్ష పడంది. హర్యానాలోని రోహ్తక్ సునారియా జైలులో ఆయన శిక్ష అనుభవిస్తున్నారు.

## న్యూక్లియర్ మిస్సైల్ ను పరీక్షిస్తున్న రష్యా

మాస్కో: మాస్కోకు వాయువ్య ప్రాంతంలో న్యూక్లియర్ మిస్సైల్ యూనిట్ సన్నద్ధతను రష్యా పరీక్షించనున్నట్లుగా అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. యూనిట్ సన్నద్ధతను రష్యా స్ట్రాటజిక్ న్యూక్లియర్ దళ కమాండర్లు పరీక్షిస్తారని ఆ దేశ రక్షణశాఖ వర్గాలు వెల్లడించినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగానే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను సైతం మోహరించనున్నట్లు సమాచారం. ఈ క్షిపణులు ఒక్కొక్కటి దాదాపు 100 కి.మీ.(62 మైళ్ళు)మేర విధ్వంసం సృష్టించగలవని మంత్రిత్వశాఖ తెలిపినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.



## హర్యానాలో

# కమలం హ్యాట్రిక్

### ఊహించని తీరుగా మరోమారు కమల వికాసం

### వ్యతిరేకత ఎంతున్నా పార్టీని విజయపథం వైపు నడిపించిన నాయబ్ సింగ్

**హర్యానా రాజకీయ చరిత్రలో వరుసగా మూడోసారి ఏ పార్టీ అధికారంలోకి రాదు అనే సంప్రదాయాన్ని బీజేపీ బద్దలు కొట్టింది. 2014, 2019లో గెలిచి హ్యాట్రిక్పై గురి పెట్టిన కమలం పార్టీ.. 2024లో విజయం సాధించి హర్యానా చరిత్రలోనే కొత్త చరిత్రను లిఖించింది. ఇక హర్యానా అసెంబ్లీ ఎన్నికలపై దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన అంచనాలను తారుమారు చేస్తూ.. బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకుని హ్యాట్రిక్ కొట్టింది. దీంతో బీజేపీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. 10 ఏళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వంపై వ్యతిరేకత, జవాన్, పహిల్వాన్, కిసాన్ ఆందోళనలను కాదని అక్కడి ప్రజలు మళ్లీ కాషాయ పార్టీకే పట్టం కట్టాయి. ఈ క్రమంలోనే ప్రస్తుత నాయబ్ సింగ్ సైనీకే మరోసారి బాధ్యతలు కట్టబెట్టటం వెనుక బీజేపీ హైకమాండ్ పెద్ద వ్యూహరచన చేస్తున్నట్టు కనిపిస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ను బీజేపీ దాటి మరోసారి బీజేపీ అధికార పగ్గాలను చేపట్టింది. 49 చోట్ల బీజేపీ జయకేతనం ఎగురవేయగా.. కాంగ్రెస్ పార్టీ 36 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్కు నాయబ్ సింగ్ సైనీ అత్యంత సన్నిహితుడు కాగా.. ఓబీసీ వర్గానికి చెందినవారు కావటంతో మరోసారి ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ వైపే అధిష్టానం మొగ్గు చూపడంతో ఆయనే సిఎంగా ప్రమాణం చేసారు.



### తొలిసారి హ్యాట్రిక్ :

ఇక హర్యానా ప్రజలు ఇప్పటివరకు ఒక్కసారి కూడా వరుసగా మూడోసారి ఏ పార్టీకి పట్టం కట్టిన దాఖలాలు లేవు. గరిష్టంగా 2 సార్లు మాత్రమే ఒక పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. 1968, 1972లో కాంగ్రెస్ పార్టీని వరుసగా రెండుసార్లు గెలిపించగా.. ఆ తర్వాత 2005, 2009లో కూడా మళ్లీ హస్తం పార్టీకి జైకొట్టారు. ఇక ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ తొలిసారి గెలిచిన 2014.. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో హర్యానా వాసులు వరుసగా బీజేపీకి అధికారం అందించారు. అయితే ఈసారి మాత్రం హర్యానా ప్రజలు బీజేపీకి వరుసగా మూడుసార్లు పట్టం కట్టి.. గత చరిత్రను చెరిపేశారు.

### అక్టోబర్ 17వ తేదీని ముహూర్తం ఎందుకు?

రామాయణ ఇతిహాసాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి ఈసారి అక్టోబర్ 17న వచ్చింది. అలాంటి పర్వదినాన కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వాల్మీకి సమాజానికి ఓ సందేశం ఇవ్వాలని చూస్తోంది. వాల్మీకి 'బోయ' కులానికి చెందినవాడని అందరికీ తెలుసు. వాల్మీకి బోయలు తెలుగు రాష్ట్రాల్లో ఓబీసీ జాబితాలో ఉండగా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉండగా, ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా ఎస్సీలుగానే పరిగణిస్తున్నారు. వాల్మీకి జయంతిని ఈ సామాజికవర్గం ప్రజలు పర్గత్ దినంగా జరుపుకుంటారు.

ఎన్నికల రాజకీయాల్లో కులాలు, సామాజికవర్గాలు ఎంత కీలక పాత్ర పోషిస్తాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తాజాగా జరిగిన ఎన్నికల్లో మూడోసారి గెలుపొందిన బీజేపీ, తమ గెలుపులో దళిత వర్గం పాత్రను గుర్తిస్తూ.. వారిని తమతోనే కట్టిపడేసుకునే వ్యూహంలో భాగంగా వాల్మీకి జయంతి నాడు హర్యానా కొత్త ప్రభుత్వాన్ని కొలువుదీరేలా ఏర్పాట్లు చేసింది. వాల్మీకి జయంతిని సెలవు దినంగా హర్యానా ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.

## నయాబ్ సింగ్ సైనీ రాజకీయ ప్రస్థానం ఇలా...

నయాబ్ సింగ్ సైనీ, కురుక్షేత్ర నుండి సిట్టింగ్ ఎంపీ మరియు ఇతర వెనుకబడిన తరగతుల కమ్యూని టీ సభ్యుడు, గత సంవత్సరం అక్టోబర్ నుండి హర్యానా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

2000 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు హర్యానా బిజెపీ సంస్థాగత నిర్మాణంలో పని చేయడం ప్రారంభించినప్పుడు 1996లో BJPతో సైనీ రాజకీయ ప్రయాణం ప్రారంభమైంది. బిజెపీ యూత్ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాత్రను పోషించడంతో పార్టీలో అతని ఎదుగుదల కొనసాగింది. 2002లో అంబాలాలో, ఆతర్వాత 2005లో జిల్లా అధ్యక్షుడయ్యారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, సంవత్సరాలుగా ఆయనకు వివిధ కీలక పదవులను కట్టబెట్టింది. 2009లో, 2012లో అంబాలా బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమించబడక ముందు హర్యానాలోని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చేశారు.

2014లో నారాయణగఢ్ నియోజకవర్గం నుంచి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఆయన రాజకీయ జీవితంలో కీలక మలుపు తిరిగింది. ఆ తర్వాత 2016లో హర్యానా ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారు.

2014లో ఎమ్మెల్యేగా తొలి విజయాన్ని రుచిచూసి మంత్రి పదవిని నిలబెట్టుకున్న సైనీ.. మనోహర్ లాల్ ఖట్టర్ కు సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్నారు. అతని ఎన్నిక మరియు కులం హర్యానా బిజెపి చీఫ్గా ఆయన ఎదుగుదలను వేగవంతం చేసినట్లు పరిశీలకులు గుర్తించారు,



ఖట్టర్ రాష్ట్ర విభాగానికి నాయకత్వం వహించడానికి విశ్వసనీయ సహాయకుడిని ఇష్టపడతారు. 2019లో, అతను లోక్సభ ఎన్నికలలో కురుక్షేత్ర నుండి తన స్థానాన్ని విజయవంతంగా సమర్థించు కున్నాడు, భారత జాతీయ కాంగ్రెస్ ప్రత్యర్థి నిర్మల్ సింగ్ను 3.83 లక్షల ఓట్ల తేడాతో ఓడించాడు.

అతను భాగమైన సైనీ కమ్యూనిటీ, హర్యానా జనాభాలో దాదాపు 8% మందిని కలిగి ఉంది మరియు కురుక్షేత్ర, యమునానగర్, అంబాలా, హిసార్ మరియు రేవారీ జిల్లాలో గణనీయమైన ఉనికిని కలిగి ఉంది.

## బీజేపీ మార్క్ సోషల్ ఇంజనీరింగ్



భారత రాజకీయాల్లో కొన్ని సామాజికవర్గాలు, కులాలను కొన్ని రాజకీయ పార్టీలకు బలమైన ఓటుబ్యాంకుగా పరిగణిస్తుంటాయి. ఆ క్రమంలో మొదటి వరుసలో ముస్లిం మైనారిటీలు, ఆ తర్వాత దళిత, ఆదివాసీలు కనిపిస్తుంటారు. ఈ వర్గాల ఓటర్లలో ఐక్యత, గంపగుత్తగా ఒకవైపే ఓటేసే స్వభావం వీరిని కొన్ని పార్టీలకు ఓటుబ్యాంకుగా మార్చేసింది. సమాజంలో అధిక సంఖ్యలో ఉండే ఇలాంటి వర్గాలను ఆకట్టుకుంటూ కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు కొన్ని దశాబ్దాలుగా రాజకీయం చేస్తూ వచ్చాయి. ఇప్పటికీ చేస్తున్నాయి. హిందూ అస్థిత్వం ప్రధాన ముడిసరుకుగా రాజకీయం చేస్తున్న కమలదళం.. కాంగ్రెస్ ఓటు బ్యాంకును చెదరగొడితే తప్ప విజయాలు సాధించలేమన్న విషయాన్ని గుర్తించింది. ముస్లిం మైనారిటీలను ఎలాగూ తమవైపు తిప్పుకోలేమని భావించిన బీజేపీ మిగతా ఓటుబ్యాంకు వర్గాలను కాంగ్రెస్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కారణంగా నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైన అగ్రవర్ణాలు, ఓబీసీ వర్గాలను సైతం ఏకం చేయడంలో కొంతమేర సఫలమైంది. ఇప్పుడు తమ పార్టీ అంత్యోదయ విధానాల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు వారికి అందేలా చూస్తూ.. మరోవైపు పార్టీ వైపు ఆకర్షితులను చేసుకుంటోంది. దీన్ని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి దగ్గరవుతున్న దళితులను దూరం చేసేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని విస్తృతంగా ప్రచారం చేసింది. కొందరు బీజేపీ నేతల నోటి దురుసు వ్యాఖ్యలు సైతం కాంగ్రెస్ ప్రయత్నాలకు ఊతమిచ్చినట్టయింది. ఫలితంగా చావుతప్పి కన్ను లొట్టపోయిన స్థితిలో మిత్రపక్షాల సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితికి బీజేపీ చేరుకుంది. ఈ ఫలితాలు ఇచ్చిన షాక్ నుంచి తేరుకున్న కమలదళం అగ్రనాయకత్వం.. దిద్దుబాటు చర్యలు చేపట్టింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వాటి ఫలితం కనిపించింది. రాష్ట్రంలో సంఖ్యాబలం ప్రకారం జాట్ల తర్వాత రెండవ అతిపెద్ద సమూహం దళితులే. రాష్ట్ర జనాభాలో 21 శాతం వరకు దళితులున్నారు. జాట్-దళిత్ ఓటుబ్యాంకు ద్వారా లోక్సభ ఎన్నికల్లో 10కి 5 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ.. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే కాంబినేషన్తో అధికారం సాధించాలని ప్రయత్నించింది. కాంగ్రెస్ ప్రయత్నాలకు బ్రేకులు వేసేందుకు.. ఆ పార్టీలోని దళిత నేత, సీఎం అభ్యర్థి రేసులో ఉన్న ఎంపీ కుమారి శెల్జా 'అలక'ను బీజేపీ 'ఆయుధం'గా మలచుకుంది. శెల్జా అంశాన్ని దళితుల ఆత్మాభిమానంతో ముడిపెట్టి వారిని కాంగ్రెస్ పార్టీకి కొంతమేర దూరం చేయగలిగింది. కాంగ్రెస్ను దళిత వ్యతిరేకిగా, పెత్తందారీ వర్గాల అనుకూల పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. తాజాగా వాల్మీకి జయంతి రోజున ప్రమాణ స్వీకార కార్యక్రమం ద్వారా దళిత వర్గాలకు బలమైన సందేశాన్ని పంపే ప్రయత్నం చేస్తోంది.





# డక్ పార్టీ కామెంట్రీ వైరల్

ఢిల్లీ: బెంగళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే కుప్పకూలిన విషయం తెలిసిందే. బెంగుళూరులోనేనా ఆడుతోంది? అనిపించేలా బంతి మాయ చేస్తుంటే.. టీమ్‌ఇండియా దారుణమైన బ్యాటింగ్ ప్రదర్శన చేసి చెత్త రికార్డుని మూటగట్టుకుంది. ఇందులో అయిదుగురు డకౌట్ కాగా.. ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అందులో అత్యధికం 20 పరుగులు. మరోవైపు న్యూజిలాండ్ మాత్రం భారీ స్కోరు సాధించింది. టీమ్‌ఇండియా ఫీల్డింగ్ చేస్తున్న క్రమంలో రవిశాస్త్రి ఆసక్తికరంగా కామెంట్రీ చేశాడు. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్ ఒకేచోట ఉన్న వీడియోలు స్కోరు బోర్డుపై ప్రదర్శితమైనప్పుడు డక్ పార్టీ అంటూ వ్యాఖ్యానించాడు. టీమ్‌ఇండియా స్కోర్ కార్డ్ చూశారా.. ఐదు డక్లు కనిపిస్తున్నాయి. జట్టులో డక్ పార్టీ జరిగింది అంటూ రవిశాస్త్రి అసహనం వ్యక్తంచేశాడు. అనంతరం న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు.. స్లిప్స్లో నిలబడి ఉన్న విరాట్, రాహుల్, సర్ఫరాజ్ విజువల్స్ కెమెరామెన్ చూపిస్తుండగా.. మళ్లీ ఈ డక్ విషయాన్ని లేవనెత్తాడు. భారత్లో ఇది కనీవినీ ఎరుగని విషయం. స్వదేశంలో భారత్ అత్యల్ప స్కోరు చేసి 46 పరుగులకే ఆలౌటయ్యారు. అక్కడ కనిపిస్తున్నారే.. ఆ ముగ్గురే డక్లు అంటూ మాట్లాడాడు. కాగా, మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన భారత కెప్టెన్ రోహిత్శర్మ పిచ్ను తప్పుగా అంచనా వేసినట్లు చెప్పాడు. నేను పిచ్ గురించి స్పష్టంగా అంచనా వేయలేదు. అందువల్లే 46 పరుగులకే ఆలౌట్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఒక కెప్టెన్గా ఆ స్కోర్ని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది అంటూ చెప్పిన విషయం తెలిసింది.

# మూడో రోజు ముగిసిన ఆట

- భారత్ 231/3 ● భారత్- న్యూజిలాండ్ మధ్య తొలి టెస్టు
- ఆటముగిసే సమయానికి 125 పరుగుల వెనుకంజలో భారత్



బెంగళూరు: భారత్– న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మూడో రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్లో కేవలం 46 పరుగులకే కుప్పకూలిన టీమ్‌ఇండియా.. రెండో ఇన్నింగ్స్లో దూకుడుగా ఆడుతోంది. ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేసింది. ఫిలిప్స్ బౌలింగ్లో టామ్కు క్యాచ్ ఇచ్చి విరాట్ కోహ్లీ (70) ఔటయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ (70) క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ కలిసి 136 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఓపెనర్లు రోహిత్ శర్మ (52), జైశ్వాల్ (35) మంచి ప్రారంభాన్నిచ్చారు. ఆట ముగిసే సమయానికి భారత్ 125 పరుగుల వెనుకంజలో ఉంది. మరో రెండు రోజులు సమయం ఉన్న తరుణంలో భారీ స్కోరు చేస్తేనే ఆటలో నిలుస్తుంది.



# టెస్టు క్రికెట్‌లో కోహ్లీ 9000




భారత్– న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్లో విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్లో 9 వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. దీంతో భారత్ తరఫున ఈ ఘనత సాధించిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. సచిన్ (15,921), రాహుల్ ద్రవిడ్(13, 265), సునీల్ గావస్కర్ (10, 122) ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. మొత్తంగా ఈ ఘనత సాధించిన 18వ ప్లేయర్గా విరాట్ నిలిచాడు. 197 ఇన్నింగ్స్లో కోహ్లీ ఈ మైలు రాయిని చేరుకున్నాడు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్లో డకౌట్గా వెనుదిరిగిన విరాట్.. రెండో ఇన్నింగ్స్లో అర్ధ శతకం పూర్తి చేసుకుని దూకుడు ప్రదర్శించాడు. ఇటీవల బంగ్లాదేశ్తో టెస్టు సిరీస్లోనూ అంతగా ఆకట్టుకోలేదు. గత కొంత కాలంగా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న విరాట్కు ఈ ఇన్నింగ్స్ ఊరటనిచ్చేదే.

# దోనీని చూసి నేర్చుకో

**రోహిత్ శర్మ కెప్టెన్సీపై సంజయ్ మంజ్రేకర్ పోస్ట్**




ముంబై: బెంగళూరు వేదికగా న్యూజిలాండ్తో జరుగుతున్న తొలి టెస్టో భారత్ పేలవ ప్రదర్శన చేసి 46 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే. ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన కివీస్ జట్టు.. అద్భుతంగా రాణించింది. రచిన్ రవీంద్ర (134), కాన్వే(91), టీమ్ సౌథీ(65) దూకుడు ప్రదర్శనతో కివీస్ 402 పరుగులు చేసింది. దీంతో న్యూజిలాండ్ 356 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈనేపథ్యంలో భారత మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ ఎక్స్ వేదికగా రోహిత్ శర్మ కెప్టెన్సీపై విమర్శనాత్మక పోస్ట్ చేశాడు. ఎంఎస్ ధోనీ కెప్టెన్సీని చూసి నేర్చుకోవాలని సూచించాడు.

రోహిత్ ముఖంలో నిరాశ తేలికగా కనిపించింది. జట్టుకి నష్టం జరుగుతుంది అని తెలిసిన వెంటనే ధోనీ.. బౌలింగ్లో మార్పులు చేస్తాడు. అదే అతడి ప్రత్యేకత. రోహిత్శర్మ తన కెప్టెన్సీలో ఆ లక్షణాన్ని అలవర్చుకోవాలి అని సంజయ్ సూచించాడు. ఓవర్ నైట్ 180/3 స్కోర్తో మూడోరోజు ఆటను ప్రారంభించిన కివీస్.. ఆట ప్రారంభంలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. భారత్ ట్రాక్లోకి వచ్చింది అనిపించింది. కానీ రచిన్(134), టీమ్ సౌథీ(65) కలిసి ఎనిమిదో వికెట్కి 199 పరుగులు జోడించారు.

# ఇరవైకి 20 వికెట్లు ఇద్దరికే

**52 ఏండ్ల రికార్డు బ్రేక్**



కరాచీ: ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ విజయంతో మురిసిపోయింది. సొంత గడ్డపై 1,348 రోజుల తర్వాత పాక్కు ఇది తొలి గెలుపు. తొలి టెస్టులో ఓడిన చోటనే పాక్ అద్భుతం చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. స్వదేశంలో 14 వరుస పరాజయాల తర్వాత ఆ జట్టుకు దక్కిన చిరస్మరణీయ విజయమిది. పైగా కెప్టెన్ షాన్ మసూద్కు కూడా ఇదే ఫస్ట్ విక్టరీ. పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించిన స్పిన్నర్లు సాజిద్ ఖాన్, నొమాన్ అలీ లు చరిత్ర సృష్టించారు. రెండు ఇన్నింగ్స్లో మొత్తం వికెట్లు సాజిద్, నొమాన్లే పడగొట్టి రికార్డు బ్రేక్ చేశారు. 52 ఏండ్ల చరిత్రలో ఈ ఘనత సాధించిన తొలి స్పిన్ ద్వయంగా క్రికెట్ పుస్తకాల్లో చోటు దక్కించుకున్నారు. మొత్తంగా ఈ ఘనత సాధించిన ఏడో స్పిన్నర్ల జోడీగా సాజిద్, నొమన్లు రికార్డుకెక్కారు. 1972లో ఇంగ్లండ్పై ఆస్ట్రేలియా బౌలర్లు మస్సీ(16), డెనిస్ లిల్లీలు 20 వికెట్లతో చరిత్ర లిఖించారు. ఆ తర్వాత ఎవరికీ సాధ్యంకాని రికార్డును పాక్ స్పిన్ ద్వయం బద్ధలు కొట్టేసింది.

# క్వార్టర్స్‌కు చేరిన సింధు



ఓడెన్స్ (డెన్మార్క్): కొన్నాళ్లుగా ఆరంభ రౌండ్లలోనే వెనుదిరుగుతున్న పీవీ సింధు డెన్మార్క్ ఓపెన్లో ఆ గండాన్ని అధిగమించింది. ఇక్కడ జరుగుతున్న సూపర్ 750 టోర్నమెంట్లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి క్వార్టర్ఫైనల్కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన రెండోరౌండ్లో మాజీ వరల్డ్ చాంపియన్ సింధు 18–21, 21–12, 21–16తో ప్రపంచ ఏడో ర్యాంకర్ హా యూ (చైనా)పై గెలిచింది. తర్వాతి రౌండ్లో సింధు.. పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గ్రెగోరియా మార్సికా (ఇండోనేసియా)తో తలపడనుంది.

# సెహ్వాగ్‌ను దాటేసిన సౌథీ

**ఎక్కువ సిక్సులు బాదిన ఆటగాళ్ల జాబితాలో టిమ్ సౌథీ**



బెంగళూరు: బెంగళూరు వేదికగా న్యూజిలాండ్తో జరుగుతోన్న తొలి టెస్టులో భారత్ 46 పరుగులకే ఆలౌటైంది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టు.. రచిన్ రవీంద్ర(134), కాన్వే(91), టిమ్ సౌథి(65) దూకుడు ప్రదర్శనతో 402 పరుగులు చేసింది. ఈ నేపథ్యంలో కివీస్ ఆటగాడు టిమ్ సౌథి కీలక మైలురాయిని చేరుకున్నాడు. టెస్టు క్రికెట్లో 93 సిక్సులు కొట్టి ఎక్కువ సిక్సులు బాదిన ఆటగాళ్ల జాబితాలో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ని అధిగమించాడు.

సెహ్వాగ్ తన కెరీర్లో 104 టెస్టు ఆడి 8,586 పరుగులు చేశాడు. అందులో 91 సిక్సులు ఉన్నాయి. ఇప్పటి వరకు 89 సిక్సులతో ఉన్న సౌథీ, తాజాగా భారత్తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్లో నాలుగు సిక్సులు బాదాడు. దీంతో సెహ్వాగ్ను అధిగమించి ఐదో స్థానానికి చేరుకున్నాడు. ఇక మోస్ట్ సిక్సెస్ జాబితాలో ఇంగ్లండ్ ఆటగాడు బెన్ స్టోక్స్ మొదటి స్థానంలో ఉన్నాడు. తన కెరీర్లో 106 టెస్టు మ్యాచ్లు ఆడిన అతడు 131 సిక్సులు బాదాడు. ఆ తర్వాతి స్థానాల్లో న్యూజిలాండ్ ఆటగాడు బ్రెండన్ మెకల్లమ్ (101), ఆడమ్ గిల్క్రిస్ట్ (100), క్రిస్ గేల్ (98) సిక్సులతో ఉన్నారు.

# పంజాబ్ బౌలింగ్ కోచ్‌గా పాంటింగ్



ఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్లో ఒక్క ట్రోఫీ కూడా గెలవని జట్లలో పంజాబ్ కింగ్స్ ఒకటి. జట్టు నిండా స్టార్లు ఉన్నా సరే 17 సీజన్లుగా పంజాబ్ టైటిల్ను ముద్దాడలేకపోయింది. అందుకని 18వ సీజన్ కోసం ఆ ఫ్రాంచైజీ గట్టిగానే సన్నద్ధమవుతోంది. ముందుగా కోచింగ్ సిబ్బందిపై గురి పెట్టిన యాజమాన్యం ఈమధ్యే ఆస్ట్రేలియా లెజెండ్ రికీ పాంటింగ్ ను హెడ్కోచ్గా తీసుకుంది. ఇప్పుడు బౌలింగ్ కోచ్ వేటను వేగవంతం చేసింది. ఆసీస్కు చెందిన మాజీ పేసర్ జేమ్స్ హోప్ బౌలింగ్ హెడ్గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని సమాచారం.

అంతేకాదు బ్యాటింగ్ కోచ్ అయిన బ్రాడ్ హడిన్, స్పిన్ బౌలింగ్ కోచ్ సునీల్ జోషీలను కూడా మరో సీజన్ కొనసాగించేందుకు పంజాబ్ యాజమాన్యం ఆసక్తి చూపిస్తోంది. పద్దెనిమిదో సీజన్ కోసం ఆరుగురిని అట్టిపెట్టుకొనే అవకాశం ఉంది. దాంతో ఆ ఆరుగురి ఎంపికపై పంజాబ్ ఫ్రాంచైజీ కసరత్తు మొదలెట్టింది. ఈ విషయమైన హెడ్కోచ్ రికీ పాంటింగ్ నిర్ణయం తీసుకుంటాడని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

## న్యూజిలాండ్ సిరీస్‌కు

# భారత మహిళల జట్టు ఎంపిక

**నెలాఖరులో కివీస్‌తో మూడు వన్డేలు**



ఢిల్లీ: మహిళల టీ20 వరల్డ్ కప్లో ఘోర వైఫల్యం తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు న్యూజిలాండ్తో వన్డే సిరీస్పై ఫోకస్ పెట్టింది. ఈ నెలాఖరులో కివీస్తో మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్కు బీసీసీఐ గురువారం హర్మన్ప్రీత్ కౌర్ నాయకత్వంలో 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేసింది. స్మృతి మంధాన వైస్ కెప్టెన్గా కొనసాగనుంది. రిచా ఘోష్, ఆశా శోభన, పూజ వస్త్రాకర్ ఈ సిరీస్కు దూరంగా ఉండనున్నారు. మరోవైపు, వికెట్ కీపర్ యాస్తికా భాటియా తిరిగి వన్డే జట్టులోకి వచ్చింది. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి చోటు పదిలం చేసుకుంది. అలాగే, సెలెక్టర్లు నలుగురు కొత్త ప్లేయర్లకు అవకాశం ఇచ్చారు. ఇటీవల ఆస్ట్రేలి ఏపై మూడు హాఫ్ సెంచరీలు బాదిన తేజాల్ హసబ్నిస్ తొలిసారిగా జాతీయ జట్టుకు ఎంపికైంది. అలాగే, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్లో ఆడిన గుజరాత్ జెయింట్స్కు చెందిన సయాలి సత్గారె, ప్రియా మిశ్రా, యూపీ వారియర్స్ పేసర్ సైమా ఠాకూర్లు కూడా పిలుపు అందుకున్నారు. మూడు వన్డేలు అహ్మదాబాద్ వేదికగానే జరగనున్నాయి.

ఈ నెల 24న తొలి వన్డే జరగనుంది.

భారత మహిళల జట్టు : హర్మన్ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, రోడ్రిగ్స్, యాస్తికా భాటియా, , ఉమా ఛెత్రి, సయాలి సత్గారె, అరుంధతి రెడ్డి, రేణుక, తేజాల్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్.

# పాకిస్థాన్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు

- 1350 రోజుల పాక్ నిరీక్షణకు తెర
- బజ్‌బాల్ క్రికెట్‌లో ఇంగ్లండ్ దూకుడుకు కళ్లెం వేసిన పాక్ ● రెండో టెస్టులో ఓడించి సిరీస్ సమం



ఇస్లామాబాద్: సొంత గడ్డపై టెస్టు విజయం కోసం మొహం వాచిపోయేలా ఎదురుచూసిన అభిమానులను పాకిస్థాన్ జట్టు సంతోషపెట్టింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ను 152 పరుగుల తేడాతో చిత్తు చేసి పాక్ గెలిచింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన 297 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 144 పరుగులకే ఆలౌటైంది. నొమన్ అలీ (8/46), సాజిద్ ఖాన్ (2/93) దెబ్బకు బజ్బాల్ ఇంగ్లండ్ కుదేలైంది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (37), బ్రైడన్ కార్సె (27), ఓలీ పోప్ (22), జో రూట్ (18), హ్యారీ బ్రూక్ (16) పెద్దగా రాణించలేదు. తొలి ఇన్నింగ్స్లో పాక్ 366 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 291 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్లో పాకిస్థాన్ 221 పరుగులు చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్ 1–1తో సమంగా నిలిచింది. బంగ్లాదేశ్తో రెండు టెస్టుల సిరీస్ను కోల్పోయిన పాక్కు ఇప్పుడీ సిరీస్ సమం కావడం పెద్ద ఊరటే. తొలి టెస్టులో ఘోర ఓటమిని చవిచూసిన సంగతి తెలిసిందే. రెండో టెస్టులో పుంజుకున్న తీరు అద్భుతమనే చెప్పాలి.

**ఇద్దరే పడగొట్టారు.. :** ఇంగ్లండ్తో రెండో టెస్టులో పాకిస్థాన్ స్పిన్నర్లు అదరగొట్టారు. నొమన్, సాజిద్ ప్రత్యర్థికి చెందిన 20 వికెట్లను పడగొట్టారు. మొదటి ఇన్నింగ్స్లో సాజిద్ ఏడు వికెట్లు తీయగా.. రెండో ఇన్నింగ్స్లో 2 వికెట్లు తీశాడు. ఇక నొమన్ అలీ మొదటి ఇన్నింగ్స్లో 3, రెండో ఇన్నింగ్స్లో ఏకంగా 8 వికెట్లు పడగొట్టడం విశేషం. బజ్బాల్ క్రికెట్ ఆడే ఇంగ్లండ్కు కేవలం ఇద్దరు స్పిన్నర్లే అడ్డుకట్ట వేయడం 1987 తర్వాత ఇదే తొలిసారి. టెస్టు చరిత్రలో ఒక మ్యాచ్లో ఇద్దరు బౌలర్లే మొత్తం 20 వికెట్లు తీయడం ఏడోసారి. ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్గా సాజిద్ ఖాన్ నిలిచాడు.

**చివరిసారి 2021లో విజయం.. :** పాకిస్థాన్కు సొంతగడ్డపై టెస్టు విజయం దక్కి దాదాపు 1350 రోజులవుతుంది. చివరిసారిగా 2021లో దక్షిణాఫ్రికాపై గెలిచింది. ఆ తర్వాత ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది. ఇప్పుడు ఇంగ్లండ్పై విజయంతో ఆ నిరీక్షణకు తెరదించింది. స్వదేశంలో వరుసగా 11 అపజయాల పరంపరకు ముగింపు లభించింది.

**డబ్ల్యూటీసీలో ఒక స్థానం పైకి.. :** ఇంగ్లండ్పై టెస్టు విజయం సాధించడంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ( 2023–25) పాయింట్ల పట్టికలో పాక్ స్థానంపై ప్రభావం పడింది. ఈ మ్యాచ్ ముందు వరకు ఆఖరి స్థానంలో ఉన్న పాక్ ఒక ప్లేస్ ముందుకొచ్చింది. దీంతో చివరి స్థానానికి విండీస్ పడిపోయింది. అయితే, ఇంగ్లండ్ స్థానంలో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం భారత్ (74.24 శాతం), ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (55.56), ఇంగ్లండ్ (43.06), దక్షిణాఫ్రికా (38.89) టాప్ –5లో కొనసాగుతున్నాయి. కివీస్ (37.50) ఆరో స్థానంలో ఉంది.

# బాబర్ అజామ్ రావడం పక్కా

**పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ**



కరాచీ: పాక్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ ఆటతీరు ఇటీవల దారుణంగా తయారైంది. చాన్నాళ్లుగా బాబర్ను తప్పించాలనే డిమాండ్లు అక్కడి అభిమానుల నుంచి వచ్చాయి. అయినా అతడికి అవకాశాలు ఇస్తూనే ఉన్న మేనేజ్మెంట్.. ఇంగ్లాండ్తో తొలి టెస్టు అనంతరం అతడిని పక్కన పెట్టేసింది. బాబర్తో పాటు సీనియర్ పేసర్ షహీన్ షా అఫ్రిదిని కూడా తప్పించింది. తాజాగా రెండో టెస్టులో ఇంగ్లాండ్ను పాకిస్థాన్ చిత్తు చేసి సంచలన విజయం నమోదు చేసింది. స్టార్లు ఇద్దరు లేకపోయినా గెలవడంతో వీరిద్దరికి జట్టులో చోటు కష్టమేనన్న వ్యాఖ్యలు వినిపించాయి. అతడి స్థానంలో వచ్చిన కమ్రామ్ ఘులామ్ సెంచరీతో రాణించడం ఇప్పుడు ఈ చర్చకు మరింత ఊపు తెచ్చింది. అయితే, బాబర్కు ఎప్పుడూ టీమ్లో స్థానం ఉంటుందని.. అతడిని పక్కన పెట్టడం తాత్కాలికమేనని మాజీ క్రికెటర్ బసిత్ అలీ వ్యాఖ్యానించాడు.

బాబర్ అజామ్ను తప్పించడంపై నానారకాలుగా వ్యాఖ్యలు వస్తున్నాయి. కానీ, అతడికి ఎప్పటికీ జట్టులో స్థానం ఉంటుంది. తప్పకుండా రెండు లేదా మూడు టెస్టుల తర్వాత జట్టులోకి వస్తాడు. ఫామ్ కోల్పోవడం క్రికెటర్లకు సహజమే. బాబర్ విషయంలో జట్టులో నుంచి తప్పించడం తాత్కాలికమే. మళ్లీ పుల్ఫామ్తో వస్తాడు అని బసిత్ తెలిపాడు. ఇంతకుముందు రమీజ్ రజా కూడా పాక్ స్పాన్సర్షిప్లపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

తదుపరి కెప్టెన్ ఎవరు?

పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీకి బాబర్ అజామ్ వీడ్కోలు పలికేశాడు. దీంతో అతడి స్థానంలో ఎవరిని నియమిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. దీనిపై బసిత్ అలీ స్పందిస్తూ.. జట్టును ముందుండి నడిపించే నాయకుడిని ఎంపిక చేయడంపై పీసీబీ దృష్టిపెట్టాలి. రాబోయే కాలంలో కీలక టోర్నీలు ఉన్నాయి. పాక్ ఆతిథ్యం ఇవ్వబోయే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉంది. ఈ పాత్రకు మహ్మద్ రిజ్వాన్ లేదా సల్మాన్ అఘాలో ఒకరు సరిగ్గా సరిపోతారనిపిస్తోంది. ఒకరిని పరిమిత ఓవర్ల ఫార్మాట్ల సారథిగా నియమిస్తే బెటర్ అని అలీ వెల్లడించాడు.

# 'పొట్టేల్' ట్రైలర్ లాంచ్




చార్ట్‌బస్టర్ సాంగ్స్, గ్రిప్పింగ్ టీజర్ ప్రామెసింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో 'పొట్టేల్' మూవీ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోతూ?రి దర్శకత్వంలో నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ చిత్రంలో అజయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. హీరోయిన్ సంయుక్త ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. తెలంగాణ సరిహద్దు దగ్గర హీరో, అతని కూతురు, టీచర్ వచ్చినప్పుడు అతని కాళ్ళపై పడి తనకు చదువు చెప్పమని వేడుకునే సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభమౌతుంది. ఇంతలో బలివ్వడానికి సిద్ధం చేసిన పొట్టేల్ ని ఎవరో దొంగలిస్తారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు, పటేల్ అజయ్ ఆదేశాలతో, హీరో కుటుంబంపై దాడి చేస్తారు. పటేల్, అమ్మాయిని బలి ఇవ్వాలని నిర్ణయించుకుంటాడు. బాధలో ఉన్న హీరో జలపాతం వద్ద నిలబడిన ప్రాణ త్యాగానికి ప్రయత్నించడంతో ట్రైలర్ ఆసక్తికరంగా ముగిసింది. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు, హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్, విద్య యొక్క ప్రాముఖ్యత సినిమా యొక్క ప్రధాన కథాంశంగా ట్రైలర్ రివిల్ చేస్తోంది. దర్శకుడు సాహిత్ మోతూ?రి ప్రతి పాత్రను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. యువ చంద్ర కృష్ణ తన కూతురి చదువు కోసం ఆరాటపడే తండ్రిగా కనిపించగా, అనన్య నాగళ్ల తన భార్య క్యారెక్టర్ లో ఇన్నోసెంట్, నేచురల్ గా కనిపించారు. చైల్డ్ ఆర్టిస్ట్ కూడా స్ట్రాంగ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. అజయ్ ఇంటెన్స్ రోల్ లో అదరగొట్టడంతో పాటు ఫీమేల్ ఎప్పిరియన్స్‌లో సర్ ప్రైజ్ చేశారు.

# రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ డర్టీ లవ్



సమాజంలో పేరుకుపోతున్న 'డర్టీ లవ్' ముసుగులో ప్రైవేట్ రూముల్లో శృంగారంతో, రేవ్ పార్టీల్లో విలాసాలతో, పబ్బుల్లో జల్సాలతో యువత మత్తులో ఎలా తూగుతున్నారో తెలిపే చిత్ర కథతో ఎ2బి ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ 'డర్టీ లవ్ ' చిత్రం రూపొందించనుంది. ఇంతకుముందు 'అన్ స్టాపబుల్' అనే నాన్ స్టాప్ కామెడీ ఎంటర్‌టైనర్ తీసిన నిర్మాత రంజిత్ రావు , తన తదుపరి చిత్రాన్ని 'బ్యాక్ డోర్' అనే సందేశ్మాతక చిత్రాన్ని తీసిన దర్శకుడు, నంది అవార్డు గ్రహీత కర్రి బాలాజీ దర్శకత్వంలో 'డర్టీ లవ్ ' అనే రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ మొత్తం పూర్తయ్యింది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. ఈ చిత్రానికి కొత్త కథానాయకుడు, నాయికల కోసం అన్వేషిస్తున్నారు. ప్రముఖ నటీ నటులు, సాంకేతిక నిపుణులుతో తెరకెక్కనున్న ఈ చిత్రం రెగ్యూలర్ షూటింగ్ త్వరలో మొదలవుతుంది.

# ప్రభాస్ బర్త్ డే ట్రీట్



ప్రభాస్ పుట్టిన రోజు అంటే హడావుడి ఏ రేంజ్లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. గ్రాండ్ పార్టీలతో అదరగొట్టడం అతడి స్పెషాల్టీ. ఈ విషయంలో డార్లింగ్ ఖర్చు విషయంలో ఏమాత్రం తగ్గడు. పిలిచి మరీ పార్టీలివ్వడం అన్నది ఇతడికే చెల్లింది. ఇక ప్రభాస్ బర్త్ డే బాష్ స్నేహితులతో అయితే వేరే లెవల్లో ఉంటుందనుకోండి. విదేశాలు చెక్కిసి.. తనతో పాటు ఫ్రెండ్స్ గ్యాగ్ తో ఆస్వాదించడం డార్లింగ్ కి అలవాటు. మరి ఈసారి బర్త్ డేని ఏ దేశంలో ప్లాన్ చేసాడో? తెలియాలి. ఇక అభిమానులకు మాత్రం పెద్దగా ట్రీట్ ఏది ఉండక పోవచ్చు. రాజాసాబ్ నుంచి ఏదైనా అప్ డేట్ రావొచ్చు. అలాగే పౌజీ నుంచి కూడా ఉండే అవకాశం ఉంది. ఈ రెండు పక్కన బెడితే రీరిలీజ్ లతో మాత్రం డార్లింగ్ మరోసారి అభిమానుల్ని ఖుషీ చేస్తున్నాడు. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ సలార్ సీజ్ ఫైర్ ని ఈనెల 19-20 తేదీల్లో ఆర్‌టిసి ఎక్స్ రోడ్స్‌లో స్పెషల్ రీ-రిలీజ్ షోలు వేస్తున్నారు. అలాగే 22న మిస్టర్ పర్ఫెక్ట్ రీ-రిలీజ్ జరుగుతుంది. ఫ్యామిలీ ఆడియన్స్ మరోసారి థియేటర్లలో చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అభిమానుల కోసం ప్రభాస్ తొలి చిత్రం ఈశ్వర్‌ని కూడా థియేటర్లలో మళ్లీ చూసే అవకాశం కల్పించారు. అంతే కాదు భారీ యాక్షన్ చిత్రం రెబల్ కూడా రీరిలీజ్ అవుతుంది. ఇది ఐదోసారి రిలీజ్ అవుతోంది. ఇలా ఒకే ఏడాది ఇన్ని రీ-రిలీజ్‌లు చేయడం డార్లింగ్ కే చెల్లింది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగానే అభిమానుల కోసం ఇలా ప్లాన్ చేసారు. సలార్, కల్కి 2898 విజయాలతో డార్లింగ్ ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ రెండు విజయాలకు ఇంకా కొనసాగింపు చిత్రాలున్నాయి. వాటిని వచ్చే ఏడాది మొదలు పెట్టనున్నారు. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ లో నటిస్తున్నారు. అలాగే హను రాఘవపూడితో వార్ బ్యాక్ డ్రాప్ లో పౌజీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.

# 'ప్రణయగోదారి' నుంచి పాట



ఫీల్ గుడ్ లవ్ స్టోరీలకు ఆడియెన్స్ నుంచి సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. పైగా కొత్త వారు ఇప్పుడు టాలీవుడ్‌లో క్రియేట్ చేస్తున్న కంటెంట్ గురించి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే పి.ఎల్.విఘ్నేష్ దర్శకత్వంలో 'ప్రణయగోదారి' చిత్రాన్ని పారమళ్ళ లింగయ్య నిర్మించారు. డిఫెరెంట్ కంటెంట్‌తో ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ అందరిలోనూ ఆసక్తిని పెంచింది. ప్రణయ గోదారి గ్లింప్స్, పోస్టర్లు, పాటలు ఆడియెన్స్‌లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. తాజాగా మరో పాటను చిత్రయూనిట్ విడుదల చేసింది. 'తెల్లారుపొద్దుల్లో' అంటూ సాగే ఈ మెలోడియస్, రొమాంటిక్ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ రిలీజ్ చేశారు. ఈ పాటకు మార్కండేయ బాణీ, సాహిత్యం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచేలా ఉన్నాయి. ధనుంజయ్, అదితి భావరాజు ఆలపించిన ఈ పాట ఎంతో శ్రావ్యంగా ఉంది. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ.. 'ప్రణయగోదారి పాటను ఇప్పుడే చూశాను. చాలా బాగుంది. దర్శక నిర్మాత విఘ్నేష్ ఎంతో ప్యాషన్‌తో సినిమా తీశాడని అర్థం అవుతోంది. మోహన్ ఈ పాటకు కొరియోగ్రఫీ చేశారు.

# నవంబర్ 15న గ్లాడియేటర్-2



తిరుగుబాటు యొక్క కొత్త వారసత్వం ప్రారంభమవుతుంది – పురాణ రిడ్లీ స్కాట్ దర్శకత్వం వహించిన గ్లాడియేటర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రైలర్ ఇప్పుడు విడుదలైంది. పురాణ ప్రయాణం కొనసాగుతుంది, శక్తి, ప్రతీకారం మరియు గౌరవం ఢీకొన్న పురాతన రోమ్ యొక్క క్రూరమైన ప్రపంచానికి ప్రేక్షకులను తిరిగి తీసుకువస్తుంది. గ్లాడియేటర్ ట్రైలర్ ఇప్పుడు క్రూరమైన మరియు నిరంకుశ చక్రవర్తులచే పాలించబడుతున్న పురాతన రోమ్ యొక్క అద్భుతమైన విజువల్స్‌తో ప్రారంభించబడింది. ప్రతీకారంతో నడిచే పాల్ మెస్కల్ యొక్క లూసియస్ తన మాతృభూమిని జయించిన తర్వాత మనుగడ కోసం పోరాడుతున్నప్పుడు పురాణ యుద్ధ సన్నివేశాలు విప్పుతాయి. రెండవ ఎపిక్ ట్రైలర్‌లో, లూసియస్ రోమన్ పవర్ ప్లేయర్ అయిన డెంజెల్ వాషింగ్టన్ యొక్క మాక్రినస్‌తో పొత్తు పెట్టుకున్నాడు. పౌలు శక్తివంతంగా చెప్పాడు, "నేను ఎన్నటికీ మీ సాధనంగా ఉండను, కానీ నా ప్రతీకారం తీర్చుకుంటాను." పెడ్రో పాస్కల్ పాత్ర పరిచయం చేయబడింది, శక్తివంతమైన పొత్తులు మరియు ద్రోహాలను సూచిస్తూ, ట్రైలర్ తీవ్రమైన గ్లాడియేటర్ యుద్ధాలు, రాజకీయ కుట్రలు మరియు హృదయాన్ని కదిలించే నాటకాన్ని ఆటపట్టిస్తుంది.



# అక్టోబర్ 25న స్ట్రీమింగ్ 'ఐందామ్ వేదం'... ట్రైలర్

అభిరామి మీడియా వర్క్స్ బ్యానర్ మీద అభిరామి రామానాథన్, నల్లమై రామనాథన్ నిర్మించిన ఐందామ్ వేదం ఒరిజినల్ వెబ్ సిరీస్‌ను ఎల్. నాగరాజన్ తెరకెక్కించారు. ఈ మూవీలో సాయి ధన్సిక, సంతోష్ ప్రతాప్, వివేక్ రాజగోపాల్, వై.జి. మహేంద్రన్, క్రిషా కురుప్, రాంజీ, దేవదర్శిని, మాథ్యూ వర్గీస్, పొన్వన్నన్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సిరీస్ జీ5 ద్వారా ఆడియెన్స్ ముందుకు అక్టోబర్ 25న రాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఐందామ్ వేదం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి విడుదల చేశారు. 'వెయ్యేళ్లకు ఒకసారి గురుడు, శుక్రుడు, శని, కుజుడు ఈ నాలుగు గ్రహాలు సూర్యుడ్ని చూసే విధంగా ఒకే వరుసలో ఉంటాయట.. అలా జరిగినప్పుడు అద్భుతం జరుగుతుందని చరిత్ర చెబుతుంది', 'నాలుగు వేదాలు ఉన్నాయి.. ఐదో వేదం ఇప్పుడు బయటకు రాబోతోంది' అంటూ సాగిన ఈ ట్రైలర్‌లో ఎన్నో అంతు చిక్కని రహస్యాలను చూపించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. మర్డర్, మిస్టరీ, థ్రిల్లర్, సోషియ ఫాంటసీ ఇలా అన్నింటిని కలిపి నాగ ఈ 'ఐందామ్ వేదం'ను అద్భుతంగా తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది.

# "తల్లి మనసు" చుట్టూ తిరిగే కథ

"తల్లిని గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రేమమయి గానే కాదు త్యాగమూర్తిగా కూడా ఆమెకు సాటి రారు మరెవ్వరు. అలాంటి ఓ తల్లి మనసు ఎలాంటి భావోద్వేగాలకు గురైంది. అందుకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? అనే అంశాల సమ్మేళనంతో "తల్లి మనసు" చిత్రాన్ని మలిచారు. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన



పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దీని ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. ఇటీవలనే షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. మిగతా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేస్తూ, "సింగిల్ షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేశాం.

# రివాల్వర్ రీటాగా కీర్తి సురేష్..



స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఓవైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో సినీ ప్రియులను అలరిస్తున్నారు. వైవిధ్యమైన కాన్సెప్టులు ఎంచుకుని సత్తా చాటుతున్నారు. ఇప్పటికే గుడ్ లక్ సఖి.. మిస్ ఇండియా వంటి లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌లో నటించారు. రీసెంట్‌గా రఘు తాత సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో రివాల్వర్ రీటా మూవీ ఒకటి. కన్నడ దర్శకుడు చంద్రు తెరకెక్కిస్తుండగా.. ప్యాషన్ స్టూడియోస్, ది రూట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. చాలా నెలల క్రితం ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. 90స్ లుక్ లో రెండు చేతిలో రివాల్వర్స్ పట్టుకుని కీర్తి కనిపించి ఆకట్టుకున్నారు. కౌ బాయ్ తరహాలో డిజైన్ చేసిన పోస్టర్.. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అయితే కీర్తి బర్త్ డే సందర్భంగా.. రివాల్వర్ రీటా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ మారింది. సినీ ప్రియులతో పాటు కీర్తి ఫ్యాన్స్ ను మెప్పిస్తుంది. రివాల్వర్ తో ఆమె ఆటాడుకుంటూ.. గూండాలకు వణుకు పుట్టిస్తూ కీర్తి సురేష్ కనిపించడంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. రివాల్వర్ రీటా మూవీతో మంచి హిట్ అందుకునేలా కనిపిస్తుందని అంటున్నారు. టీజర్ చాలా ఇంప్రెసివ్ గా ఉందని చెబుతున్నారు. సినిమాలోని కొన్ని యాక్షన్ సీక్వెన్సుల్లో కీర్తి అదరగొట్టినట్లు టీజర్ చూస్తే తెలుస్తుందని కామెంట్లు పెడుతున్నారు. కీర్తి బ్యాగు వేసుకొని నిల్చున్న సీన్ తో టీజర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత కారులో ఉన్న గూండాలు ఆమె బ్యాగ్ కొట్టేసి పారిపోతారు. ఆ బ్యాగ్ తెరవగా.. అందులో రివాల్వర్, రక్తంతో ఉన్న కత్తి, హ్యాండ్ గ్రెనేడ్ ఉండడంతో వారంతా షాకవుతారు. ఇంతలో మాస్ ఎంట్రీ ఇస్తారు కీర్తి సురేష్. నువ్వు పోలీసా, రా ఏజెంటా లేక డానా అని వాళ్లు ఆమెను అడగ్గా.. తాను సామాన్లు ముందు ఇవ్వమని చెబుతారు. దీంతో వారు ఇచ్చేస్తారు. ఆ తర్వాత తన బ్యాగ్ ను తీసుకుని ఇంటికి వెళ్లిపోదామని చూస్తారు కీర్తి. అప్పుడే ఇంటి నుంచి ఫోన్ వస్తుంది. కూరగాయలకు వెళ్లి ఇంత సేపవుతుంది ఎక్కడికి పోయావంటూ తల్లి (రాధిక శరత్ కుమార్) అరుస్తూ ఉంటారు. కట్ చేస్తే కొన్ని యాక్షన్ సీన్స్ యొక్క షాట్స్ చూపించారు మేకర్స్. సునీల్, అజయ్ ఘోష్ వంటి పలువురు యాక్టర్స్ కూడా సినిమాలో నటిస్తున్నారు. మరి రివాల్వర్ రీటా మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో? ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# దుబాయ్‌లో 'దేవర'

'దేవర' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన ఈ మూవీ కోస్టల్ ఏరియా బ్యాగ్‌డ్రాప్‌తో హై లెవెల్ యాక్షన్‌తో రూపొందింది. దీంతో ఇది పాన్ ఇండియా రేంజ్‌లో ప్రభావం చూపించింది. క్రేజీ యాక్షన్‌తో రూపొందిన 'దేవర' సినిమాకు మొదట్లో మిక్స్‌డ్ టాక్ వచ్చింది. కానీ, ప్రేక్షకుల నుంచి స్పందన మాత్రం భారీ స్థాయిలో లభించింది. ఫలితంగా ఈ చిత్రం అదిరిపోయే వసూళ్లను సాధించి సత్తా చాటింది. దీంతో క్లీన్ హిట్ స్టేటస్‌ను సైతం సొంతం చేసింది. ఇలా ఈ చిత్రం రికార్డు రన్‌తో లాభాలను కూడా



అందుకుంటోంది. ఫలితంగా ఈ చిత్రాన్ని కొన్న వాళ్లంతా సంతోషంగా ఉన్నారు..'దేవర' సినిమాకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నాగ వంశీ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. తర్వాత ఆయన ఈ రైట్స్‌ను వేరే బయ్యర్లకు అమ్మేశారు. ఇక, ఈ సినిమా అందరికీ లాభాలను అందించడంతో కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లో నాగ వంశీ సక్సెస్ పార్టీని ఇచ్చారు. దీనికి చిత్ర యూనిట్ మాత్రమే హాజరు అయింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సక్సెస్‌తో ఫుల్ జోష్‌లో ఉన్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగ వంశీ.. ఇప్పుడు దుబాయ్‌లో డిస్ట్రిబ్యూటర్లకు కూడా పార్టీని ఇచ్చారు. ఈ సినిమాను కొన్న బయ్యర్లు అందరినీ తన ఖర్చులతో దుబాయ్ తీసుకు వెళ్లిన ఆయన.. అక్కడ అదిరిపోయే రీతిలో పార్టీని ఇచ్చారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వాస్తవానికి నిర్మాత నాగ వంశీ 'దేవర' సినిమాను కొన్న వాళ్లంతా హ్యాపీగా ఉన్నారని, ఈ కలెక్షన్లు జెన్యూన్‌గా చెప్పినవే అని పేర్కొన్నారు. కొందరు మాత్రం ఈ సినిమా బయ్యర్లు మాత్రం సంతోషంగా లేరని ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో నాగ వంశీ వాళ్లకు సక్సెస్ పార్టీ ఇవ్వడం.. వాళ్లంతా సంతోషంగా పాల్గొనడం చూసిన వాళ్లంతా ఈ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక, కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా మూడు వారాల్లో వరల్డ్ వైడ్‌గా రూ. 250 కోట్లు షేర్‌తో పాటు రూ. 520 కోట్లు వరకూ గ్రాస్ వసూలు చేసింది. అంతేకాదు, అన్ని భాషల్లోనూ ఇధి లాభాలను అందుకుంది. తద్వారా ఇది పాన్ ఇండియా రేంజ్ హిట్‌గా నిలిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044